ప్రేమతో మాట్లాడు
ఆలోచించి మాట్లాడు
అర్థం చేసుకొని మాట్లాడు
మంచి మాట్లాడు
తెలివిగా మాట్లాడు
నవ్వుతూ మాట్లాడు
మనస్సు విప్పి మాట్లాడు
పూర్తిగా విన్న తరువాత మాట్లాడు
మనస్సు నొప్పించకుండా మాట్లాడు
తక్కువ మాట్లాడు

TGTEL/25/A1132

మానవాళికి
# జనం వార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

Q6 NEWS తెలుగు

మేడ్చల్ | ఆదివారం | 06.09.2026 | సంపుటి : 2 | సంచిక : 65 | పేజీలు : 8 | వెల : 5/- | ఎడిటర్ : గడ్డమీది నాగరాజు పటేల్



## మోదీని వణికించిన యువతకు
# రేవంత్ ఓ లెక్కా?

దేశం వదిలించుకున్న పార్టీని మన నెత్తిన పెట్టుకున్నాం

హామీలు అమలు చేయని సీఎం రాజీనామా చేయాలి

రాష్ట్రంలో జాబ్ కేలండర్ లేదు..,స్కాం కేలండర్ నడుస్తోంది

తెలంగాణ సాధించిన కేసీఆర్ రాజీనామా చేయాలా? : కేటీఆర్ ధ్వజం

ఎన్నికల ముందు 'యూత్ డిక్లరేషన్' పేరిట అలవికాని హామీలతో నిరుద్యోగులను, విద్యార్థులను కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. రాబోయే 825 రోజులు ఈ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్‌గా మారతాయని ధ్వజమెత్తారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ రాజీనామా చేయాలా? 1,000 రోజులైనా హామీలు అమలు చేయలేని సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలా... అని ప్రశ్నించారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన 'యువ సమరభేరి' సభలో కేటీఆర్ ప్రసంగించారు.

కరీంనగర్, సెప్టెంబర్ 5 : ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్నే వణికించిన యువతకు తెలంగాణ సీఎం ఓ లెక్క కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. కరీంనగర్‌లో శనివారం నిర్వహించిన 'యువ సమరభేరి' సభలో కేటీఆర్ మాట్లాడారు. ఉడుకు నెత్తు రు ఉరకలెత్తితే పోరాటం పోటెత్తుతుందని, యువతతో పెట్టుకుంటే పెద్దపెద్ద వాళ్లే దిగిపోయారన్నారు. కష్టపడి సాధించుకు న్న తెలంగాణను పదేళ్లపాటు అభివృద్ధి పథంలో నడిపించా మని పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, యూత్ కమిషన్, ప్రైవేటు కంపెనీల్లో 75 శాతం

-మిగతా 2 లో..



## కల్వకుంట్ల కుటుంబమా..
# కాసోక్కండి
## అసెంబ్లీలో తేల్చుకుందాం

రుణమాఫీ, రైతుభరోసాలపై చర్చిద్దాం

కేసీఆర్ అసెంబ్లీకి రా.. లేదంటే రాజీనామా చెయ్..

2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలనే..

నెలాఖరులో సిరిసిల్ల.. అక్టోబరులో సిద్దిపేట, గజ్వేల్‌కు వస్తా

నకిరేకల్ ప్రజాపాలన ప్రగతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

బీఆర్ఎస్ అన్ని రకాలుగా రాష్ట్రాన్ని ముంచి గద్దె దిగిపోయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న వారి చరిత్రను ప్రజలు గమనించాలని కోరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. 100 పడకల ఆస్పత్రిని సీఎం ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**నల్లగొండ, సెప్టెంబర్ 5 :** "బీఆర్ఎస్ నేతలు తెలంగాణను బందిపోటుల్లా దోచుకున్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు అనేక రకాలుగా మోసపోయారు. చివరి విడత రైతు భరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారు. బీఆర్ఎస్ ఎగవేసిన రూ.36వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. మా ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. నల్గొండ జిల్లాకు మూడు ఎమ్మెల్సీ పదవులు ఇచ్చాం. కేసీఆర్ సీఎం అయితే వారి కుటుంబసభ్యులకు పదవులు ఇచ్చారు. మా ప్రభుత్వంలో ఉద్యమకారుల పిల్లలకు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 1.06 కోట్ల రేషన్‌కార్డులు ఇచ్చాం. 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. బీఆర్ఎస్ కార్యకర్తలకూ వాటిని

-మిగతా 2 లో..

## విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నాం

టీచర్ల సమస్యల పరిష్కారానికి రెండేళ్ల సమయం ఇవ్వండి

ఆర్థిక వెసులుబాటును బట్టి అన్నింటినీ పరిష్కరిస్తా

లేదంటే ఎన్నికల పరీక్షలో నన్ను ఫెయిల్ చేయండి

ప్రతిపక్షాల మాయలో పడి రోడ్లపైకి రావొద్దు : సీఎం రేవంత్‌రెడ్డి

కొడంగల్‌లో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం

03



## మోదీ తెలివైన వారు..

ఆయన చెప్పినట్లు చేయాలి: బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :ప్రధాని నరేంద్ర మోదీపై బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించారు. అత్యంత స్ఫూర్తిదాయకమైన ప్రపంచ నేతల్లో ఆయన ఒకరని ప్రశంసించారు. మోదీ చాలా తెలివైన వారని.. అస్థిరమైన ప్రపంచ పరిస్థితుల మధ్య ఆయన అనుసరిస్తున్న విధానం ప్రత్యేకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఏదైనా బాగా ఆలోచించే చెప్తారని.. ఆయన చెప్పినట్లు చేయాలన్నారు. "గతంలో భారత పర్యటనకు రావాలనుకున్న

-మిగతా 2 లో..

## కేబినెట్ మార్పు చేర్పులకు
# కసరత్తు!?

అసెంబ్లీ సమావేశాలు ముగియగానే కార్యాచరణ

ప్రస్తుతం కేబినెట్‌లో మూడు ఖాళీలు

నామినేటెడ్ పదవులు కూడా ఒకే సారి భర్తీ

సరిగ్గా పని చేయని వారికి తప్పని ఉద్వాసన



**హైదరాబాద్, సెప్టెంబర్ 5 :** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనలో అత్యంత కీలకమైన రాజకీయ ఘట్టానికి తెరలేపుతోంది. మంత్రివర్గంలో మార్పుచేర్పులు ,ఖాళీల భర్తీ ప్రక్రియను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి తుది అనుమతి లభించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగియగానే ఈ విస్తరణ ప్రక్రియను పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ పరిణామం కేవలం పదవుల పెంపకానికే పరిమితం కాకుండా, పార్టీపై , పాలనపై సీఎం తన పట్టును మరింత బిగించే ప్రక్రియగా కనిపిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్‌లో సాంకేతికంగా ఖాళీలు ఏర్పడగా, కొండా సురేఖ

-మిగతా 2 లో..

## భూములు దోచుకోవడానికే
# 22ఏ తీసుకొచ్చారు

రాష్ట్రాన్ని స్థిరాస్తి వ్యాపారంగా మార్చారు

భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడవలేని పరిస్థితి

: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమేనని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ మాదిరిగానే ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి సైతం భూములను అమ్మే ప్రయత్నం చేస్తున్నట్లు దుయ్యబట్టారు. నిషేధిత భూసమస్యలపై ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద భాజపా ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.



**హైదరాబాద్, సెప్టెంబర్ 5 :** "కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చి దోచుకుంటోంది. భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకొచ్చారు. 22ఏ కింద తమ భూములు ఉన్నాయని చాలామందికి తెలియదు. ధరణి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా దోచుకుందో అందరికీ తెలుసు. రాష్ట్రాన్ని స్థిరాస్తి వ్యాపారంగా మార్చారు. అన్ని రకాల అనుమతులు ఉన్న భూములను 22ఏ జాబితాలో పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమే.

-మిగతా 2 లో..



## నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 107 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 134 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 208 (కిలో) |
| స్కిన్ లెస్ | 235 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹76



## 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

అధికారులకు కీలక సూచనలు చేసిన స్పీకర్, చైర్మన్?

హైదరాబాద్, సెప్టెంబర్ 5 : సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్

-మిగతా 2 లో..

## కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోంది

2ఏతో ప్రజల భూములను లాక్కునే కుట్ర

కేసీఆర్ ప్రభుత్వం బాటలో రేవంత్ కూడా..

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 5 : సామాన్యుల ఆస్తులు, రైతుల పొలాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. 22ఏ నిషిద్ధ జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల సొంత భూములను లాక్కునేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద బీజేఎల్పీ నేత

-మిగతా 2 లో..



## రైతులను ఇబ్బంది పెడుతున్న సీఎం

బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేత హరీశ్‌రావు విమర్శ

సిద్దిపేట, సెప్టెంబర్ 5 : బీఆర్ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ రైతుల పాలిట రైతు బాంధవుడిలా మారితే, నేడు కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి ఇబ్బందులు పెడుతున్నారని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం హబ్షీపూర్ చౌరస్తా వద్ద శనివారం కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై భారాస ఆధ్వర్యంలో రైతుల

-మిగతా 2 లో..





## కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో ఈరోజు జరిగిన మహాధర్నాకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల భూములపై పడ్డ ఏ పాలకుడు చరిత్రలో బాగుపడలేదని హెచ్చరించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం 'ధరణి'తో ప్రజలను పీడించి ఏ విధంగా అధికారానికి దూరమైందో... ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తూ తన గోతిని తానే తవ్వుకుంటున్నారని మండిపడ్డారు. హైడ్రా, క్యూర్, 22ఏ వంటి నిర్ణయాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, 30 శాతం కమీషన్ల కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో బీఆర్ఎస్ కంటే దారుణమైన పరాభవం తప్పదని స్పష్టం చేశారు. వెంటనే 22ఏ కింద చేర్చిన బాధితుల భూములపై రివ్యూ జరిపి, ఆ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చిచెప్పారు.

## ఈనెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే అవకాశం ఉందని గుత్తా అన్నారు.సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి? ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.సభ్యుల ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలను ఒకరోజు ముందే అందించాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి ఒక అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉభయ సభల సమావేశాలు ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థ సమర్థతకు నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వం తరఫున సమావేశాలకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షాకాల సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయనేది బిజినెస్ అడ్వైజరీ కమిటీ–బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండాగా ఉంటాయి.



## మోదీ తెలివైన వారు..

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో కొవిడ్ ప్రబలడంతో పర్యటన రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఎట్టకేలకు ఇక్కడికి చేరుకోవడం ఆనందంగా ఉంది. మోదీని కలవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ఆయన్ను అత్యంత స్ఫూర్తిదాయకమైన ప్రపంచ నాయకుల్లో ఒకరిగా భావిస్తా. చాలా మంది ప్రపంచ నేతల మాటలు విన్నప్పుడు ఆందోళన, అభద్రతా భావం కలుగుతుంది. కానీ.. మోదీ మాట్లాడితే ఆయన చెప్పినట్లు చేయాలనిపిస్తుంది. చాలా స్ఫూర్తి పొందొచ్చు. ఆయన పాలనలో భారత్ అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోంది' అని బెల్జియం ప్రధాని పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై భారత్ పాత్ర కీలకంగా మారిందని బార్ట్ డె వెవర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా.. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను అభివర్ణించారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితి సమయంలో బ్రస్సెల్స్ ఇప్పుడు భారత్‌ను ఒక కీలక, విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందన్నారు. ఆ దేశంతో బంధాలను ఆర్థికంగా, రాజకీయంగానే కాకుండా వ్యూహాత్మకంగానూ మరో స్థాయికి తీసుకెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న సుంకాలపై బెల్జియం ప్రధాని పరోక్ష విమర్శలు చేశారు. 'ఈ రోజుల్లో అడ్డంకులు పెంచాలని, మార్కెట్లను మూసివేయాలని, సుంకాలు విధించాలని చాలా మంది పిలుపునిస్తున్నారు. కొందరు ఈ రోజు తీసుకున్న నిర్ణయాన్ని రేపు రద్దు చేస్తారు. ఎల్లుండి మళ్లీ పునరుద్ధరిస్తారు. నేను ఎవరి గురించి మాట్లాడుతున్నానో మీకు తెలిసే ఉంటుంది. అటువంటి వారి వల్ల ప్రపంచ వాణిజ్యమే ప్రమాదంలో పడే అవకాశం ఉంది. స్వేచ్ఛా మార్కెట్లు, బలమైన ఆర్థిక భాగస్వామ్యాల వల్లే అభివృద్ధి సాధ్యమవుతుంది' అని వ్యాఖ్యానించారు.

# కల్వకుంట్ల కుటుంబం.. కాస్కోండి

(మొదటిపేజీ తరువాయి)

అందిస్తున్నాం. వారి ఇళ్లలో ఉచిత కరెంట్ వస్తోందంటే మా ప్రభుత్వం కృషి కాదా?మేం ఇచ్చిన రైతుభరోసా నిధులను ఎవరైనా బీఆర్ఎస్ కార్యకర్తలు తీసుకోలేదా?పేదలకు సహాయం చేసినందుకు ఇందిరమ్మ పాలన పోవాలా?" 'మీదంతా గతమే బిడ్డా.. రాసిపెట్టుకో.. మీకు భవిష్యత్తు లేదు. మీ బతుకులు చీకటిమయమే.. రేవంత్‌రెడ్డి ఉన్నంతకాలం.. కార్యకర్తలు అండగా నిలిచినంత కాలం బీఆర్ఎస్ అనే మాటనే ఎత్తనివ్వం. తెలంగాణ తులసి వనంలో బీఆర్ఎస్ గంజాయి మొక్కను పీకుతాం'అని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వచ్చేసారి సిరిసిల్ల, సిద్దిపేటలో కూడా కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. ఈ నెలాఖరుకు సిరిసిల్లకు వచ్చి ఆ గడ్డపై మూడు రంగుల జెండా ఎగురవేస్తానన్నారు. వచ్చే నెల్లో సిద్దిపేటపై దండయాత్ర చేస్తామన్నారు. బావబామ్మర్దులు ఎవరిని తెచ్చుకుంటారో తెచ్చుకోవాలని, సిరిసిల్ల, సిద్దిపేటలో తేల్చుకుందామని, కల్వకుంట్ల కుటుంబం కాసుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి శనివారం నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో ఏరియా ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వేయి రోజుల ప్రజా పాలన ప్రగతి సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. సీట్లు పెరిగితే 117, ఉన్న సీట్లే ఉంటే 90 సీట్లతో మళ్లీ 2029లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తంచేశారు. వచ్చే పదేళ్లు తమ ప్రభుత్వమే ఉంటుందని, 2024 నుంచి 2034 వరకు రెండు సార్లు ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్‌పాలన ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కేసీఆర్ అసెంబ్లీకి రా.. లేదంటే గౌరవంగా రాజీనామా చెయ్.. గజ్వేల్‌లో తేల్చుకుందాం..'అని పేర్కొన్నారు. 'ఏ ప్రభుత్వంలోనైనా 365 రోజు లు ఉద్యోగానికి రాకపోతే ఉద్యోగస్తులను తొలగిస్తారు. వెయ్యి రోజులు ప్రతిపక్ష నాయకుడిగా రూ.22,24,40,000 జీత భత్యాలు, తిరగడానికి బండి, ఉండడానికి ఇల్లు, అన్ని వసతులు తీసుకున్న కేసీఆర్ ఒక్క రోజు కూడా బయటకు రాలేదు. డిస్మిస్ చేయాలా వద్దా? ఆలోచించండి. కేసీఆర్ తీసుకున్న జీతం పేద ప్రజలు కట్టిన పన్నులు కాదా? ఎవడబ్బ సొమ్మని పందికొక్కులా మెక్కి ఫామ్‌హౌస్‌లో పడుకున్న మొనగాడు వస్తుండట, తెలంగాణను ఉద్ధరిస్తడట'అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షనేత, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

### నాకు సంస్కారం లేకపోతే రోడ్డుపై కాలు పెట్టరు

తనకు చదువు రాదని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ తనకు



చదువు వస్తదో రాదో కానీ సంస్కారం ఉందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తనకు సంస్కారం లేకపోతే ఒక్కడు కూడా రోడ్డు మీద కాలు పెట్టరని, ఫామ్‌హౌస్‌లో పడుకోవాలన్నారు. సంస్కారం ఉంది కాబట్టే సీతక్క, కొండా సురేఖను ఇంట్లోకి పిలిచి రాఖీ కట్టించుకున్నానని, అదే తన సంస్కారమన్నారు. సంస్కారం లేని కేటీఆర్ ఆస్తి కోసం సొంత చెల్లిని మెడ పట్టి బయటకు నెట్టిన దుర్మార్గుడని.. తనకు, కేటీఆర్‌కు పోలికేంటన్నారు. ప్రజలను మోసం చేసి కొడుకు, అల్లుడు, బిడ్డ, చుట్టాలను బందిపోట్ల ముఠాను మొత్తం తీసుకొచ్చి దోచుకుతిన్నారన్నారు. కేసీఆర్ బిడ్డ జైలు నుంచి దుఃఖంతో ఇంటికిపోతే, ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని కేటీఆర్ ఇంట్లో నుంచి బయటకు గెంటేసిన దుర్మార్గుడని రేవంత్‌రెడ్డి అన్నారు. సొంత చెల్లికి అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాడా..? అని ఎద్దేవా చేశారు. ప్రజలు పదేళ్ల ఆనాటి పాలనను, వెయ్యి రోజుల తమ పాలనను బేరీజు వేసుకుని చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి, నేటి సంక్షేమ పథకాలను అంచనా వేయాలన్నారు. తాము వచ్చాక 25,35,000 రైతులకు రూ.2 లక్షల చొప్పున రూ.20,615 కోట్లు రుణమాఫీ చేశామన్నారు. దీనిపై సిద్దిపేట గడ్డమీద అయినా, సిరిసిల్ల అడ్డమీద అయినా చర్చకు సిద్ధంగా ఉన్నామని, మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. చేతనైతే తండ్రి, కొడుకు, అల్లుడు అసెంబ్లీకి వస్తే లెక్కలు తేల్చుదామన్నారు. మా నిజాయితీ ఏందో, మీ బతుకేందో అసెంబ్లీలోనే తేల్చుకుందామని సవాల్ చేశారు.

### పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం: మంత్రి ఉత్తమ్

దక్షిణ తెలంగాణను సాగునీటి కష్టాల నుంచి గట్టెక్కించేందుకు ఎస్–ఎల్‌బీసీ సొరంగమే శాశ్వత పరిష్కారమని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు జల సంజీవనిగా మారనున్న ఈ ప్రాజెక్టుకు ఎన్ని అవరోధాలు ఎదురైనా 2028 జూన్ నాటికి సొరంగంతోపాటు పెండింగ్ ప్రాజెక్టుల పనులన్నీ పూర్తి చేస్తామనన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్‌కార్డులు జారీ కాలేదని, ప్రజలకు దొడ్డు బియ్యమే సరఫరా చేశారని మండిపడడ్డారు.

# కేబినెట్ మార్పు చేర్పులకు కసరత్తు!?

(మొదటిపేజీ తరువాయి)

బర్తరఫ్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రాతినిధ్యంతో పాటు బీసీ మహిళా స్థానం ఖాళీ అయింది. అంటే ప్రస్తుతం మూడు ఖాళీలు ఉన్నాయి. దీంతో పాటు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఉమ్మడి నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రాతినిధ్యాన్ని కల్పించడం సీఎం రేవంత్ ముందున్న ప్రధాన లక్ష్యం. మూడేసి ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, పనితీరు సరిగ్గా లేని కొంతమంది మంత్రుల శాఖలను మార్చడం లేదా వారి స్థానంలో నూతన ముఖాలకు అవకాశం కల్పించేందుకు విస్తృత స్థాయిలో ప్రణాళిక సిద్ధమైంది. కొండా సురేఖను తప్పించిన వెంటనే, నష్ట నివారణ చర్యల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ముగ్గురు కీలక బీసీ మహిళా నేతలకు ఉన్నతమైన నామినేటెడ్ పదవులను కట్టబెట్టడం ద్వారా తన సామాజిక వ్యూహాన్ని చాటుకున్నారు. కేబినెట్ హోదా కలిగిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా గద్వాల విజయలక్ష్మి , మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద , కుడా ఛైర్‌పర్సన్‌గా గుండు సుధారాణి లను నియమించడం ద్వారా బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేశామనే సంకేతాన్ని పంపించారు. ఇదే సూత్రాన్ని రాబోయే కేబినెట్ భర్తీలోనూ పాటిస్తూ ఒక బీసీ మహిళకు మంత్రిపీఠం దక్కేలా రేవంత్ ప్రణాళికలు రచిస్తున్నారు. మరోవైపు, పాత కాంగ్రెస్ నేతలు , కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతల మధ్య సమన్వయం పాటించడం ఈ కేబినెట్ విస్తరణలో రేవంత్ రెడ్డికి ఎదురుకానున్న పెద్ద పరీక్ష. పార్టీ కోసం మొదటి నుంచీ కష్టపడిన సీనియర్ ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నారు. అధిష్టానంతో ఉన్న సత్సంబంధాలను ఉపయోగిస్తూ దిల్లీ స్థాయిలో పావులు కదుపుతున్నారు. అయితే, మంత్రివర్గంలో కేవలం రాజకీయ సమీకరణాలే కాకుండా, రాబోయే స్థానిక సంస్థలు మరియు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి ఉపయోగపడే డైనమిక్ నాయకులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ విస్తరణ ద్వారా రేవంత్ రెడ్డి కేవలం ఖాళీలను పూరించడమే కాకుండా, పనితీరు సరిగ్గా లేని మంత్రులకు హెచ్చరిక పంపేలా పెర్ఫార్మెన్స్ బేస్డ్ ప్రక్షాళన చేయనున్నారు. ఐటీ, రెవెన్యూ, నీటిపారుదల వంటి కీలక శాఖలు తప్ప మిగిలిన శాఖల్లో పనితీరును సమీక్షించి, సమర్థులైన అధికారులకు మరియు మంత్రులకు తగిన రీతిలో పోర్ట్‌ఫోలియోలను పునర్విభజించే అవకాశం ఉంది. ఈ దిశగా ఇప్పటికే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు కూడా పూర్వవ్వడం పాలనాపరమైన మార్పులకు సంకేతంగా నిలుస్తోంది.రాబోయే కేబినెట్ విస్తరణ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఒక రకమైన పొలిటికల్ రీసెట్ కాబోతోంది. అంతర్గత అసమ్మతికి తావులేకుండా, సామాజిక న్యాయాన్ని కాపాడుతూ, నామినేటెడ్ పదవులు , కేబినెట్ బెర్తులను ఒకేసారి భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వంపై మరియు కాంగ్రెస్ క్యాడర్‌పై తన అజమాయిషీని రేవంత్ రెడ్డి మరోసారి నిరూపించుకోనున్నారు.



## రైతులను ఇబ్బంది పెడుతున్న సీఎం

(మొదటిపేజీ తరువాయి)

మహాధర్నా, వంటావార్పు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'రేవంత్‌రెడ్డి పాలనలో రైతులు రోడ్లమీదికి వచ్చి ధర్నా చేసే పరిస్థితి నెలకొంది. రోజూ వ్యవసాయానికి 7, 8 గంటల పాటైనా విద్యుత్తు సరఫరా చేయడం లేదు. రైతు బీమాను నిలిపేశారు. రైతు బంధు సొమ్ము మూడేళ్లకు రూ.29 వేల కోట్లు ఎగ్గొట్టారు. యూరియా యాప్‌ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోంది. కేంద్రంలో భాజపా ప్రభుత్వం రూ.900 ధర ఉన్న డీఏపీని రూ.2200కు పెంచారు. దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కాళేశ్వరం ఉప కాలువలను కనీసం గజమైనా తవ్వలేదు. మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాల అన్నదాతలకు కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుల ద్వారా నీళ్లివ్వకుండా సీఎం మోసం చేస్తున్నారు. ఆరు గ్యారంటీలంటూ హామీలు అమలు చేయకుండా ప్రజలను పూర్తిగా వంచించారు' అని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, భారాస రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ, దుబ్బాక పురపాలిక ఛైర్‌పర్సన్ శ్రీరాంసంగీత, వైస్ ఛైర్‌పర్సన్ సులోచన, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కొత్త పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి

### మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్:** ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించి, కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే డిసెంబరు 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2026' ఏర్పాట్లు, రోడ్‌షోలు, ఎంవోయూలపై పరిశ్రమలశాఖ డైరెక్టర్ కార్యాలయంలో శనివారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను మరింత బలోపేతం చేసేలా.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఇతర రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిలిచేలా పలు పాలసీలను గ్లోబల్ సమిట్‌లో ఆవిష్కరించేందుకు కసరత్తు చేస్తున్నాం. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను విశ్వవ్యాప్తం చేసేలా.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమిట్‌కు విస్తృత ప్రచారం లభించేలా రోడ్‌షోలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాం. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలపై ఈ సమిట్ వేదికగా పారిశ్రామికవేత్తలకు విస్తృత అవగాహన కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. సమిట్‌లో కుదిరిన ఎంవోయూలు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలయ్యేలా చొరవ తీసుకుంటున్నాం. భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే రంగాలకు ఈ సమిట్‌లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వనున్నాం. విదేశీ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా లాజిస్టిక్స్, ప్రోటోకాల్, హాస్పిటాలిటీ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాం. శాఖల మధ్య సమన్వయం లోపించకుండా.. ప్రతి శాఖకు స్పష్టమైన బాధ్యతలు, గడువులు నిర్దేశించాం. ప్రత్యేక కమిటీలను నియమించాం. నిర్దేశిత గడువులో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసేలా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నాం" అని వివరించారు.



## మోదీని వణికించిన యువతకు రేవంత్ ఓ లెక్కా?

(మొదటిపేజీ తరువాయి)

రిజర్వేషన్, యువతకు రూ.10లక్షల రుణాలు, రూ.4వేల నిరు ద్యోగభృతి, కాలేజీ విద్యార్థినులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో జాబ్ కేలండర్ లేదని, స్కాం కేలండర్ నడుస్తోందని విమర్శించారు. నోటిఫికేషన్ లేకపోయినా లూటిఫికేషన్ కొనసాగుతోందన్నారు. నిరుద్యోగుల సమస్యలను ప్రశ్నిస్తే బూతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వెయ్యి రోజులైనా హామీలను అమలు చేయలేని రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ రాజీనామా చేయాలా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అశోక్‌నగర్‌లో ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన రాహుల్‌గాంధీ.. ఓట్లు వేయించుకున్న తర్వాత తెలంగాణకు అడ్రస్ లేకుండా పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దండం పెట్టి ఓట్లు వేసిన ఉద్యోగులే కాంగ్రెస్‌కు పిండం పెడతారన్నారు. రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల భూములు, ఆస్తులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కన్నేసిందని కేటీఆర్ ఆరోపించారు. పాలిటెక్నిక్ కళాశాలలను కార్మిక శాఖ పరిధిలోకి తెచ్చేందుకు ఉద్దేశించిన జీవో 97ను రద్దు చేసే వరకు బీఆర్ఎస్ విద్యార్థుల వెంట ఉండి పోరాడుతుందని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారంలోని పాలిటెక్నిక్ కాలేజీలో 20 రోజులుగా ఆందోళన చేస్తున్న విద్యార్థులను కలిసిన కేటీఆర్ వారి సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌తోపాటు సిరిసిల్ల, కరీంనగర్ తదితర పట్టణ ప్రాంతాల్లో విలువైన భూముల్లో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలల ఆస్తులపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఆరోపించారు. తాను సిరిసిల్ల ఎమ్మెల్యేగా, మాజీ మంత్రిగా, ఈ జిల్లా బిడ్డగా విద్యార్థులకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంచడంపైనే దృష్టి పెట్టిందని కేటీఆర్ తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు టీఎస్–ఐపాస్ తీసుకొచ్చామన్నారు. సుమారు 6.50 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించామని వివరించారు. ఎన్నికల సమయంలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, విద్యార్థులకు వివిధ దశల్లో ఆర్థిక సాయం, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామన్న హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు.

## భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకొచ్చారు

(మొదటిపేజీ తరువాయి)



భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడవలేని పరిస్థితి ఉంది. వక్ఫ్‌భూములపై తప్ప అన్ని భూములపై సీఎం రేవంత్ కన్నేశారు. రాష్ట్రాన్ని ఆర్ఆర్ రియల్ ఎస్టేట్ సంస్థగా మార్చారు. ఉద్యోగులకు జీతాలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారు. 60 లక్షల ఎకరాలకు పైగా భూమిని 22ఏలో పెట్టారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజాస్వామ్యం ఉందా?కాంగ్రెస్ నాయకులను, అధికారులను హెచ్చరిస్తున్నా.. మీరు దోచుకున్న ప్రతి రూపాయి వసూలు చేసి ప్రజలకు పంచుతాం. బీఆర్ఎస్ మాదిరిగా కాంగ్రెస్ కూడా 30 శాతం కమీషన్ అడుగు తోంది. కమీషన్ల కోసమే ప్రజల భూములను నిషేధిత జాబితాలో పెట్టారు. రానున్న రోజుల్లో 22ఏపై ఇంటింటికీ వెళ్లాలి.. రేవంత్ ప్రభుత్వంపై పోరాటం చేయాలి. 22ఏలో పెట్టిన పేదల భూములను తొలగించాలి" అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# 264 ఎకరాల్లో భారీ ప్రాజెక్ట్

- దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్
- హైదరాబాద్‌లో టీసీఎస్ రూ.70వేల కోట్ల పెట్టుబడి
- గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో క్యాంపస్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కీలక సమావేశం
- దేశానికే ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు: సీఎం రేవంత్



**హైదరాబాద్, సెప్టెంబర్ 5 :** హైదరాబాద్‌లో భారీ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ ఏకంగా రూ. 70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్‌తో వేలాది మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండటంతో పాటు, హైదరాబాద్‌కు గ్లోబల్ ఏఐ రంగంలో మరింత కీలక స్థానం దక్కనుంది. పీటీఐ కథనం ప్రకారం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ హైదరాబాద్‌లో 264 ఎకరాల భూమిని దక్కిం చుకున్నట్లు శనివారం ప్రకటించింది. ఇక్కడ భారీ స్థాయిలో ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయ నుంది. ఈ ప్రాజెక్ట్ కోసం హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు. ఈ డేటా సెంటర్ సామర్థ్యం గరిష్ఠంగా 1 గిగావాట్ (జీడబ్ల్యూ) వరకు ఉంటుంది. ప్రపం చవ్యాప్తంగా ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు ఉపయోగించుకునేలా దీన్ని ప్రత్యేకంగా రూపొందించనున్నారు. అధిక సామర్థ్యం ఉన్న కంప్యూటింగ్ సిస్టమ్స్‌ను నిర్వహించేందుకు లిక్విడ్-కూల్డ్ టెక్నాలజీతో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ప్రాజెక్ట్ వల్ల హైదరాబాద్ ప్రాంతంలో నేరుగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలు వస్తాయని హైపర్‌వాల్ట్ తెలిపింది. ఈ మౌలిక సదుపాయాలను నిర్మించి నిర్వహించేందుకు హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు. కస్టమర్ల అవసరాలు, టెక్నాలజీలో వచ్చే మార్పులను బట్టి ఈ ప్రాజెక్ట్‌ను దశలవారీగా చేపట్టనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రానికి, దేశానికి "చారిత్రాత్మకమైనది"గా అభివర్ణించారు. ఏఐ విప్లవంలో హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ స్థాయిలో ముందంజలో ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఏఐకి అవసరమైన మౌలిక సదు-పాయాలపై హైదరాబాద్ దృష్టి పెడుతోందని చెప్పారు. "ఈ దశాబ్దం ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్‌ది. ఏఐ మోడల్స్, వాటిని నడిపించే కంప్యూటింగ్ సామర్థ్యం వే గంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదు-పాయాలుగా మారుతున్నాయి. ఈ కంప్యూటింగ్ సదుపాయం తెలంగాణలో ఉండటం మనకు ఒక అదనపు ప్రయోజనం" అని రేవంత్ రెడ్డి అన్నా రు. డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణంలో గ్రీన్ ఎనర్జీని ఉపయో గించడంతో పాటు, నీటి వినియోగాన్ని సమతుల్యం చేసే డిజైన్ విధా నాలను పాటించనున్నట్లు కంపెనీ తెలిపింది. టీసీఎస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కె. కృతివాసన్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ తమ "ఇన్‌ఫ్రాస్ట్రక్చర్-టు-ఇంటెలిజెన్స్" వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. ఏఐకి సిద్ధంగా ఉండే మౌలిక సదుపా యాలను టీసీఎస్ క్లౌడ్, ఏఐ, ఎంటర్‌ప్రైజ్ సామర్థ్యాలతో కలిపి ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్ల అవసరాలను తీర్చేందుకు హైదరాబాద్‌కు అవసరమైన స్థాయి, ప్రతిభ, టెక్నాలజీ ఎకోసిస్టమ్ ఉన్నాయి" అని కృతివాసన్ అన్నారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా ఏఐ, డేటా సెంటర్ల రంగంతో పాటు విద్యుత్, కూలింగ్, నెట్‌వర్కింగ్, నిర్మాణం, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ వంటి అనుబంధ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నా యి. పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలకు 2026 జనవరిలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి కొద్ది నెలల్లోనే ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చాయి. దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించింది.

ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత చేరువైంది. ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి.అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న కారు..

### 8 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి



**త్రిశూర్, సెప్టెంబర్ 5 :** కేరళంలోని త్రిశూర్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. హైవేపై ఆగిఉన్న లారీని ఓ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎనిమిది మంది ఇంజినీరింగ్ విద్యార్థులు మృతిచెందారు. కైపమంగళం ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ కారు గురువాయూర్ నుంచి కొడుంగళూరు వెళ్తుండగా హైవేపై లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. సమాచారమందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని అతి కష్టమ్మీద కారులోని వారిని బయటకు తీశారు. ప్రమాద సమయంలో వాహనంలో మొత్తం 8 మంది ఉండగా.. ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు కేరళం పోలీసులు వెల్లడించారు. మృతులంతా తమిళనాడులోని దిండిగుల్ ప్రాంతంలో గల ఓ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. మృతుల పేర్లు, ఇతర వివరాలు ఇంకా తెలియరాలేదు. అతివేగమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన జరిగిన సమయంలో జాతీయ రహదారిపై మరమ్మతులు జరుగుతున్నాయని పోలీసులు వెల్లడించారు. ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోంది.

## కేటీఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం..

**హైదరాబాద్, సెప్టెంబర్ 5 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తృటిలో రోడ్డు ప్రమాదం నుంచి బయటపడ్డారు. కరీంనగర్‌కు వెళుతుండగా శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆయన ప్రయాణిస్తున్న కారు పాక్షికంగా దెబ్బతిన్నప్పటికీ, కేటీఆర్‌కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కరీంనగర్‌లో నిర్వహించ తలపెట్టిన విద్యార్థి, యువజన సదస్సులో పాల్గొనేందుకు కేటీఆర్ శనివారం బయలుదేరారు. మార్గమధ్యలో అలుగునూరు వద్ద ఆగగా, పార్టీ కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడ కార్యక్రమం ముగించుకుని ప్రయాణం తిరిగి ప్రారంభమైన వెంటనే, కారుకు సమాంతరంగా వెళుతున్న ఒక లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు వెనుక భాగంలోని డోర్ తీవ్రంగా దెబ్బతింది. ప్రమాద సమయంలో కేటీఆర్ కారులోనే ఉన్నప్పటికీ, ఆయన సురక్షితంగా బయటపడటంతో పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. కేటీఆర్ ప్రయాణాల్లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది జులైలో జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ వద్ద ఆయన కాన్వాయ్‌లోని రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఆ ప్రమాదంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు గాయాలయ్యాయి.



## సీఎం రేవంత్‌ను దూషించలేదు

### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 5 :** కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై అవకాశం దొరికినప్పుడల్లా విమర్శనాస్త్రాలు సంధించే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక్కసారిగా యు-టర్న్ తీసుకున్నారు. తాను రేవంత్ రెడ్డిని ఎప్పుడూ దూషించలేదని, కేవలం ఒకట్రెండు అంశాల్లో మాత్రమే అభిప్రాయ భేదాలు వచ్చాయని క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌తో తనకు ఎలాంటి వ్యక్తిగత వైరం లేదని స్పష్టం చేసిన ఆయన, సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్, డిప్యూటీ సీఎం నియోజకవర్గం మధిర స్థాయిలోనే తన మునుగోడు నియోజకవర్గానికి కూడా రూ. 2 వేల కోట్ల నిధులు వచ్చాయని ప్రశంసల జల్లు కురిపించారు. త్వరలో జరగబోయే సీఎం బహిరంగ సభకు వేలాది మంది కార్యకర్తలతో తరలివెళతానని చెప్పారు.

## ఎవరు పడితే వాళ్లను పార్టీలోకి చేర్చుకోబోం

### కొండా సురేఖ చేరికపై బీజేపీ నేత మురళీధర్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 5 :** మాజీ మంత్రి కొండా సురేఖ బీజేపీలో చేరనున్నారంటూ వస్తున్న వార్తలపై ఆ పార్టీ సీనియర్ నేత మురళీధర్‌రావు స్పందించారు. ఈ ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చుతూ, పార్టీలో చేరికలపై తమకంటూ ఒక స్పష్టమైన విధానం ఉందని తెలిపారు. "ఎవరిని పడితే వారిని పార్టీలో చేర్చుకోబోం" అని ఆయన శనివారం స్పష్టం చేశారు. కొండా సురేఖ చేరిక ప్రచారం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని మురళీధర్‌రావు ఆరోపించారు. "ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత సంక్షోభం నెలకొంది. ఆ అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి కథనాలను ప్రచారంలోకి తెస్తున్నారు" అని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజకీయాలపై మాట్లాడు తూ, రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీనే సరైన ప్రత్యామ్నాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. మురళీధర్ రావు చేసిన ఈ వ్యాఖ్యలతో కొండా సురేఖ చేరికపై జరుగుతున్న ప్రచారానికి తెరపడినట్లయింది.

## 4 రాష్ట్రాల్లో జనగణన

### ఈ డిసెంబర్ 1 నుంచే షురూ!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది ఉత్తరాఖండ్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గోవాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఈ రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియను కాస్త ముందుగానే నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 1న జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఇది వచ్చే ఏడాది అంటే 2027 జనవరి 4 వరకు కొనసాగుతుంది. ఈ జనాభా గణనకు సంబంధించిన వివరాల్ని భారత రిజిస్ట్రార్ జనరల్ , సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అయితే ఈ 4 రాష్ట్రాల్లోని ప్రజలు ముందుగానే వారి వివరాల్ని నమోదు చేసుకునేందుకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఆప్షన్ జనగణన అధికారిక ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు 15 రోజులు అంటే 2026 నవంబర్ 16 నుంచి 30వ తేదీ వరకు అవకాశం ఉంటుందని తెలిపారు.



## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 5 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మహా ధర్నా' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. "వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా వేతనం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, కనీసం తన నియోజకవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు. కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.



## విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నాం

### టీచర్ల సమస్యల పరిష్కారానికి రెండేళ్ల సమయం ఇవ్వండి

**ఆర్థిక వెసులుబాటును బట్టి అన్నింటినీ పరిష్కరిస్తా**

**లేదంటే ఎన్నికల పరీక్షలో నన్ను ఫెయిల్ చేయండి**

**ప్రతిపక్షాల మాయలో పడి రోడ్లపైకి రావొద్దు : సీఎం రేవంత్‌రెడ్డి**

**కొడంగల్‌లో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం**

**వికారాబాద్, సెప్టెంబర్ 5 :** 'పదేళ్లు ఓ కుటుంబం విద్యా వ్యవస్థను విధ్వంసం చేసింది. రెండేళ్లు డెడికేటెడ్‌గా పనిచేసి వికాసం వైపు నడిపించి, దేశానికే దిక్సూచిగా తీర్చిదిద్దుకుందాం'అని సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. శనివారం కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో రేవంత్‌రెడ్డి మాట్లా డారు. 'నాకు రెండేళ్ల సమయం ఇవ్వండి.. విద్యాశాఖ మంత్రిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నా.. ఆర్థిక వెసులుబాటును బట్టి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా.. రెండేళ్ల తర్వాత మీరు ఆశించిన ఫలితం రాకపోతే ఎన్నికల పరీక్షలో వంద మార్కులేస్తారో.. సున్నా మార్కులేస్తారో మీ ఇష్టం. మీ ఉద్యోగులు ఒక్కసారి పరీక్ష రాస్తే 35 ఏళ్లు ఉంటుంది.. మా సర్వీస్ ఐదేళ్లే. ప్రతీ ఐదేళ్లకోసారి పరీక్ష రాయాల్సి ఉంటుంది.. మా పనితీరును బట్టి ఆ పరీక్షలో పాస్ చేస్తారో.. ఫెయిల్ చేస్తారో మీ ఇష్టం'అని రేవంత్ అన్నారు. ప్రతిపక్షాల మాయలో పడి ఉపాధ్యాయులు రోడ్ల మీదకు రావద్దని, మీ సమస్యలు పరిష్కరించడానికి విద్యా కమిషన్ వేశామని, కేశవరావును సలహాదారుగా నియమించామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన 123 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు రేవంత్‌రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి అవార్డులు అందజేశారు. ప్రభుత్వ బడుల్లో చదివే వారిలో ఎక్కువ శాతం పేద విద్యార్థులేనని, వీరికి అత్యున్నత విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యాభివృద్ధిలో 2023లో తెలంగాణ 28వ స్థానంలో ఉండగా, ప్రజా ప్రభు త్వం కొలువుదీరాక ప్రస్తుతం 17వ స్థానానికి వచ్చామన్నారు. ఇది ఉపాధ్యాయుల కృషితోనే సాధ్యమైందని కొని యాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యా ర్థుల సంఖ్య ఏటా పెరుగుతోందని తెలిపారు. విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన సంస్కరణలతో పాలిటెక్నిక్‌లో 95శాతం అడ్మిషన్లు నమోదయ్యాయని తెలిపారు. సాంకేతిక విద్యలో తెలంగాణ వేగంగా దూసుకుపోతోందన్నారు. ఐటీఐలలో ఇంతకుముందు అంబాసిడర్ కారు ఉంచి మెకానిక్ నేర్చుకోమనే వారని, తాను సందర్శనకు వెళ్లినప్పుడు ఇది చూసి ఆశ్చర్యం వేసిందని తెలిపారు. అంబాసిడర్ రిపేర్ నేర్చుకుని ప్రస్తుతం ఉన్న కార్లను ఎలా రిపేర్ చేస్తామని ఓ విద్యార్థి చెప్పగా.. రూ.4 వేల కోట్లతో ప్రతీ నియోజకవర్గంలో ఏటీసీ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు) ఏర్పాటు చేశామన్నారు. ఐటీఐలను వీటికి అనుసంధానం చేసి, విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రూ.8.11 లక్షల కోట్లు అప్పు చేసి పోయిందని సీఎం రేవంత్‌రెడ్డి దుయ్య బట్టారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా సర్వీస్‌ను 60 ఏళ్లకు పెంచారని, బెనిఫిట్స్ పెండింగ్‌లో పెట్టి ఆయన (కేసీఆర్) ఫామ్ హౌస్‌లో పడుకుంటే ప్రజా ప్రభుత్వం వచ్చి న 90 రోజుల్లోనే రూ.6 వేల కోట్లు చెల్లించిందని తెలిపారు. ఇప్పుడు కూడా ఖజానాలో ఎన్ని సమస్యలున్నా బకాయిల కోసం ప్రతి నెలా రూ.వెయ్యి కోట్లు విడుదల చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాణా, కలెక్టర్ దీపక్‌తివారీ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ అనుకూల పేదలు, ఎస్సీ ఎస్టీలు, మైనార్టీలే టార్గెట్‌గా ఓట్ల తొలగింపు జరుగుతోందన్నారు. ఈ విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని తెలిపారు. గతంలో ఈడీ, సీబీఐ పేరుతో భయపెట్టించిన బీజేపీ.. ఇప్పుడు ఎస్ఐఆర్ తెచ్చి తడిగుడ్డతో గొంతు కోస్తోందని మండిపడ్డారు. బిహా ర్, పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి వ్యూహంతోనే ఆపార్టీ గెలిచిందన్నారు. ఓటర్లకు అవసరమైన సర్టిఫికెట్లను వెంటనే ఇవ్వాలని కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లను ఆదేశించారు.

## ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలి

- 12 ఏళ్ల కిందటి కాలనీని 22ఏలో చేర్చారు
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఫైర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 5 :** రూపాయి రూపాయి కూడబెట్టుకుని నిర్మించుకున్న ఇళ్లను రాత్రికి రాత్రి 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ దారుణ నిర్ణయమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీలో 22ఏ భూముల సమస్యపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. అన్ని ప్రభుత్వ శాఖల అనుమతులతో 55 ఎకరాల్లో 1,500 ఇళ్ల నిర్మాణం జరిగి 12 ఏళ్లు గడుస్తోందని... ఇప్పుడు ఉన్నట్టుండి ఆ ఇళ్లను నిషేధిత జాబితాలో పెట్టడంపై కాలనీవాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. బాధితుల పక్షాన పోరాడతానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసాన్ని ఏ దరఖాస్తు ఆధారంగా 22ఏ జాబితా నుంచి తొలగించారో, అదే నిబంధనలను సామాన్య ప్రజల ఆస్తులకు కూడా వర్తింపజేసి వెంటనే తొలగించాలని ఎంపీ రఘునందన్ రావు సూటిగా నిలదీశారు. కేవలం సాంకేతిక తప్పు జరిగిందని రెవెన్యూ మంత్రి క్షమాపణలు చెబితే సరిపోదని, తక్షణమే ఆ తప్పును సరిదిద్ది ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ 22ఏ జాబితా పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యా రంగానికే జీవితం అంకితం



సర్వేపల్లి రాధాకృష్ణ (1888 సెప్టెంబరు 5 - 1975 ఏప్రిల్ 17) 1962 నుండి 1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు. గతంలో 1952 నుండి 1962 వరకు భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేశాడు. 1949 నుండి 1952 వరకు సోవియట్ యూనియన్‌లో భారతదేశానికి రెండవ రాయబారిగా ఉన్నాడు. 1939 నుండి 1948 వరకు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి నాల్గవ వైస్-ఛాన్సలర్‌గా, 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెండవ వైస్-ఛాన్సలర్‌గా కూడా ఉన్నాడు.

రాధాకృష్ణన్ తులనాత్మక మతం, తత్వశాస్త్రం యొక్క 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన, విశిష్టమైన పండితులలో ఒకరిగా పరిగణించబడ్డాడు.৷1৷ ৷2৷ ఆయన కలకత్తా విశ్వవిద్యాలయంలో కింగ్ జార్జ్ వి చైర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్‌లో 1921 నుండి 1932 వరకు, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో స్పాల్డింగ్ చైర్ ఆఫ్ ఈస్టర్న్ రెలిజియన్ అండ్ ఎథిక్స్ కు 1936 నుండి 1952 వరకు తన సేవలనందించాడు.৷3৷ భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టారని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో (చైనా, పాకిస్తాన్లతో యుద్ధ సమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేశాడు. డాక్టర్ రాధాకృష్ణన్ కేవలం ఒక రాష్ట్రపతి మాత్రమే కాదు. తన జీవితంలో ఎక్కువ భాగాన్ని విద్యా రంగానికే అంకితం చేసిన నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు, ప్రఖ్యాత తత్వవేత్త. ఆయన అనేక విద్యాసంస్థల్లో తత్వశాస్త్ర బోధకుడిగా పనిచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాలకు వైస్–ఛాన్సలర్‌గా విశిష్ట సేవలందించారు. ఆ తర్వాత స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా, అనంతరం రెండవ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్య గురించి ఆయన వ్యక్తపరిచిన ఆలోచనలు నేటికీ ఎంతో ప్రాసంగికమైనవి.

గతంలో ఒక ఉపాధ్యాయ దినోత్సవ ప్రసంగంలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ డాక్టర్ రాధాకృష్ణన్ సూక్తిని గుర్తుచేసుకుంటూ.. "విద్య యొక్క అంతిమ లక్ష్యం కేవలం సమాచారాన్ని సేకరించడం మాత్రమే కాదు... మనలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే మానసిక పరిపక్వతను, హేతుబద్ధమైన ఆలోచనా దృక్పథాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడమే." అని పర్కొన్నారు. ఈ ఉన్నతమైన ఆలోచనే రాధాకృష్ణన్‌ను ఈ దినోత్సవానికి నిరంతర ప్రేరణగా నిలబెట్టింది. ఆయన దృష్టిలో విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలు, పరీక్షలు లేదా సాంకేతిక నైపుణ్యాలకే పరిమితం కాదుజ.. విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనా శక్తి, తార్కిక దృష్టి, బాధ్యతాయుత పౌర భావాలను పెంపొందించడమే నిజమైన విద్య. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, 1948లో కేంద్ర ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయ విద్యా కమిషన్ (యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్)ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ దేశంలోని విశ్వవిద్యాలయ విద్య తీరుతెన్నులను కూలంకషంగా పరిశీలించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కీలక మార్పులను సూచించింది. స్వతంత్ర భారతంలో ఉన్నత విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఈ నివేదిక ఒక బలమైన పునాదిగా నిలిచింది. విశ్వవిద్యాలయ విద్య నిర్మాణం, బోధనా ప్రమాణాలు, పరిశోధనలు మరియు విద్యా నిర్వహణ వంటి రంగాలపై ఈ కమిషన్ సిఫార్సులు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. తర్వాతి కాలంలో వచ్చిన కొఠారి కమిషన్ నివేదికతో పాటు, రాధాకృష్ణన్ కమిషన్ ఇచ్చిన 1948–49 నాటి నివేదిక దేశ విద్యా విధానాల రూపకల్పనకు మూలస్తంభంగా నిలిచిందని ప్రభుత్వ పత్రాలు స్పష్టం చేస్తున్నాయి.

ఉపాధ్యాయ దినోత్సవం 2026 సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీలో జాతీయ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. పాఠశాల విద్యా రంగానికి విశేష సేవలందించిన 48 మంది ఉపాధ్యాయులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సెప్టెంబర్ 5న ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలను అందజేయనున్నారు. ఈ పురస్కార గ్రహీతలను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో మూడు దశల పారదర్శక ప్రక్రియ ద్వారా ఎంపిక చేశారు. వీరు దేశంలోని 27 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు, ఆరు కేంద్ర ప్రభుత్వ సంస్థల పరిధికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పాఠశాల విద్య నాణ్యతను పెంచి, తమ బోధన ద్వారా విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించేందుకు భారత ప్రభుత్వం 1958లో జాతీయ ఉపాధ్యాయ అవార్డులను ప్రారంభించింది. భారతదేశంలో జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవానికి, ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవానికి మధ్య తేడా ఉంది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఏటా అక్టోబర్ 5న నిర్వహిస్తారు. యునెస్కో ( వివరాల ప్రకారం, 1994 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఉపాధ్యాయుల స్థితిగతులకు సంబంధించి 1966లో ఐక్యరాజ్యసమితికి చెందిన ఐఎల్ఓ , యునెస్కో చేసిన చారిత్రక సిఫార్సులను ఆమోదించిన జ్ఞాపకార్థం దీనిని నిర్వహిస్తున్నారు. ఈ సిఫార్సుల ద్వారా ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతలు, శిక్షణ, నియామకం మరియు పని పరిస్థితులకు సంబంధించిన అంతర్జాతీయ ప్రమాణాలు ఏర్పడ్డాయి. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల కోసం సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు ఏర్పాటు చేసి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అనేక పాఠశాలల్లో సీనియర్ విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయుల పాత్రను పోషించి జూనియర్ తరగతులకు బోధిస్తుండగా, ఉపాధ్యాయులు తమ రోజువారీ తరగతి గది బాధ్యతల నుండి కాసేపు విశ్రాంతి తీసుకుని ఈ సంబరాల్లో పాలుపంచుకుంటున్నారు. ఈ ప్రత్యేక తేదీ భారత దేశపు గొప్ప పండితుడు, తత్వవేత్త, రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో ముడిపడి ఉంది. ఆయన 1888 సెప్టెంబర్ 5న జన్మించారు. ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకునే సంప్రదాయం 1962లో ప్రారంభమైంది. రాధాకృష్ణన్ భారత రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఆయన విద్యార్థులు, అభిమానులు ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. అయితే, ఆయన తన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకోవడానికి బదులుగా, బోధనా వృత్తిని మరియు ఉపాధ్యాయ సమాజాన్ని గౌరవించడానికి ఈ రోజును 'ఉపాధ్యాయ దినోత్సవం'గా పాటించాలని సూచించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబరు 5 న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరంలో ఉన్న తిరుత్తణిలో తమిళనాడుకు వలస వెళ్లిన తెలుగుదంపతులు సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించాడు.

# 11 రోజుల తర్వాత సజీవంగా మరో ఇద్దరు

**60 ఏళ్ల మహిళను రక్షించిన సిబ్బంది**

**ఇంకా తీవ్రంగా శ్రమిస్తున్న రెస్క్యూ బృందాలు**

**ఇప్పటివరకు 1,344కు చేరిన మృతుల సంఖ్య**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరదలు, కొండచరియల విరిగిపడటంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. విపత్తు సంభవించి 11 రోజులు గడిచినా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసేందుకు భద్రతా బలగాలు, అంతర్జాతీయ రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ క్రమంలో శనివారం ఇద్దరిని సజీవంగా రక్షించడం ఆశలు రేకెత్తించింది. ఒక విదేశీయుడిని అపర్ త్రిశూలీ–1 జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం నుంచి బయటకు తీసుకురాగా, మరో మహిళను నువాకోట్ జిల్లా బిదూర్‌లో కాపాడారు. మరోవైపు వరదల్లో ఇప్పటివరకూ మృతి చెందిన వారి సంఖ్య 1,344కు చేరింది. భోటేకోశీ వరదల ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న అపర్ త్రిశూలీ–1 ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్న ఓ విదేశీయుడిని నేపాల్ సైన్యం సజీవంగా బయటకు తీసింది. రెస్క్యూ అనంతరం అతడిని హెలికాప్టర్ వద్దకు తరలించి వైద్య సిబ్బంది ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. అతడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఇదే సమయంలో నువాకోట్ పట్టణంలో.., ధ్వంసమైన ఒక ఇంటి నుంచి చండికా శ్రేష్ట అనే 64ఏళ్ల వృద్ధురాలిని సహాయ సిబ్బంది ప్రాణాలతో బయటకు తీశారు. మెరుగైన వైద్యం కోసం ఆమెను హెలికాప్టర్‌లో కాఠ్‌మాండ్ తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న వృద్ధురాలిని దుప్పటిలో చుట్టి ఇంటి నుంచి బయటకు మోసుకెళ్తున్న దృశ్యాలను నేపాల్ సైన్యం సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. ఇప్పటికే శుక్రవారం త్రిశూలీ–3ఏ జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం నుంచి ఇద్దరు నేపాలీలను సజీవంగా బయటకు వచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన మృతదేహాలు ఎక్కువగా నీటిలో ఎక్కువకాలం ఉండటం, బురద, శిథిలాల కింద చిక్కుకోవడంతో తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా లభించకపోవడంతో మృతుల గుర్తింపు అధికారులకు పెద్ద సవాలుగా మారింది. ఇప్పటివరకు అవసరమైన ప్రక్రియలు, డీఎన్ఏ నమూనాల సేకరణ పూర్తయ్యాక 1,030 మృతదేహాలను తాత్కాలికంగా ఖననం చేశారు. అయితే గుర్తింపు పూర్తైన 96 మృతదేహాలను మాత్రమే కుటుంబాలకు అప్పగించారు. మృతుల గుర్తింపులో డీఎన్ఏ పరీక్షలు కీలకంగా మారాయి. ఇందుకోసం మృతదేహాల నుంచి సేకరించిన నమూనాలను కుటుంబ సభ్యుల జీవ నమూనాలతో సరిపోల్చాల్సి ఉంటుంది. నువాకోట్‌లోని తాత్కాలిక ఫీల్డ్ ఆసుపత్రిలో డీఎన్ఏ నమూనాల సేకరణ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. నేపాల్ సైన్యం సుమారు 20 హెలికాప్టర్లను సహాయక చర్యలకు వినియోగిస్తోంది. నువాకోట్, రసువా జిల్లాల్లో గాలింపు, రక్షణ, సహాయక సామగ్రి పంపిణీ నిరంతరం కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణం, ప్రమాదకరమైన పర్వత ప్రాంతాలు, వరదలకు దెబ్బతిన్న హెలిప్యాడ్‌ల కొరత ఉన్నప్పటికీ హెలికాప్టర్లు సహాయక చర్యలు నిర్వహిస్తున్నాయి. నువాకోట్‌లో ఉప్పొంగిన టాడీ నదిపై తాత్కాలిక తాడు వంతెన నిర్మించేందుకు సైనిక ఇంజినీరింగ్ బృందాలు పనిచేస్తున్నాయి. రహదారి సంబంధాలు తెగిపోయిన ప్రాంతాలకు భూసంబంధిత రవాణాను పునరుద్ధరించడమే లక్ష్యంగా ఈ పనులు సాగుతున్నాయి. ఈ విపత్తులో ఇప్పటివరకు 1,344 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో దాదాపు 5 వేల మంది ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. గల్లంతైన వారిలో కనీసం 589 మంది విదేశీయులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా ప్రజలను రక్షించారు. నేపాల్‌లోని ఎనిమిది జిల్లాల్లో మృతదేహాలు లభ్యమయ్యాయి. చిత్వాన్‌లో అత్యధికంగా 360 మృతదేహాలు లభించగా, పశ్చిమ నావల్‌పరాసీలో 230, తూర్పు నావల్‌పరాసీలో 222 మృతదేహాలు వెలికితీశారు. మిగిలినవి నువాకోట్, రసువా, గోర్ఖా, ధాదింగ్, తనహూన్ జిల్లాల్లో లభించాయి.

# టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాల్సిందే

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**విజయవాడ, సెప్టెంబర్ 5 :** విజయవాడలోని ఏ కన్వెన్షన్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు ఉత్తమ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఏమన్నారంటే.. దేశ భవిత అయిన విద్యార్థులను తీర్చిదిద్దుతోన్న టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఉపాధ్యాయుల నియామకాలు జరగాలన్న ఆలోచనతో తమ హయాంలోనే డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం కూడా మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియామకం చేపట్టాం. వైసీపీ నేతలు 350కి పైగా పిటిషన్లను వేసి నియామకాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. వాటన్నింటినీ దాటుకుని నియామకాలు పూర్తి చేసి ఉద్యోగాలు ఇచ్చాం. ఎక్కువ సమయం పాఠశాలలోనే విద్యార్థులను తీర్చిదిద్దే గురుతర బాధ్యతలో టీచర్లు ఉంటారు. భవిష్యత్తును ఊహించి నిర్ణయాలు తీసుకోవటం వల్లే ఐటీ లాంటి విప్లవాన్ని అందిపుచ్చుకున్నాం. పాలనా సంస్కరణలు, టెక్నాలజీ వినియోగం లాంటి అంశాలే మన తెలుగు వారిని అగ్రస్థానంలో నిలబెట్టాయి. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు వచ్చాయి. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాల్సిందే నంటూ పిలుపునిచ్చారు.

**ఉద్యోగులు, టీచర్లకు శుభవార్త**

ఉద్యోగులు, టీచర్లకు కూడా ఇవాళ ఓ శుభవార్త తెలియచేయాలని అనుకుంటున్నానని ఉపాధ్యాయ దినోత్సవం సభలో వ్యాఖ్యానించారు. 12వ పీఆర్సీ నియామకానికి ఆంగీకారం తెలియచేశామన్న ముఖ్యమంత్రి, రెండు డీఏలను ఈ అక్టోబరు నుంచి ఇవ్వాలని నిర్ణయించామని చెప్పుకొచ్చారు. 2022 ఏడాది సరెండర్ లీవ్‌ను సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాల్లో వేస్తామని తెలిపిన చంద్రబాబు?, పోలీసులకు ఈ దసరాకు అదనపు సరెండర్ లీవ్ ఇస్తున్నామని ప్రకటించారు. పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను 10–15 శాతం పెంచుతున్నామని తెలిపారు. ఎంప్లాయిస్ హెల్త్ ఇన్సూరెన్స్‌ను కూడా ప్రతినెలా నిధులు జమ చేసేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన సీఎం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా బాధ్యతగా ఉద్యోగులను కలుపుకుని వెళ్లాలనే నిర్ణయం తీసుకున్ననట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటనలతో కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేసారు ఉపాధ్యాయులు.



## జమ్మూకశ్మీర్‌లో లష్కరే కమాండర్ హతం

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయ్యిబా కమాండర్ ను జమ్మూకశ్మీర్‌లో భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. కొంతకాలంగా ఉగ్రవాది యాసిర్ కదలికలపై నిఘా పెట్టిన భద్రతా బలగాలు శుక్రవారం యూస్‌మార్గ్ (శీబంఘితీస్త్ర)లో అతడిని గుర్తించాయి. ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో యాసిర్ హతమైనట్లు అధికారులు వెల్లడించారు. శుక్రవారం యూస్‌మార్గ్‌లోని పర్వత ప్రాంతాల్లో గాలింపు చేపట్టిన భద్రతా బలగాలపై ఓ ఉగ్రవాది కాల్పులు జరిపాడు. దీంతో కొనసాగిన ఎదురు కాల్పుల్లో అతడు మరణించాడు. హతమైన ఉగ్రవాదిని యాసిర్‌గా గుర్తించినట్లు శనివారం కశ్మీర్ పోలీసులు వెల్లడించారు. యాసిర్ గతంలో లష్కరే తయ్యిబాకు చెందిన ఓ ఉగ్రముఠాలో సభ్యుడిగా ఉండేవాడు. ఏడాది క్రితం ఆ బృందం నుంచి విడిపోయి, స్వతంత్రంగా ఉగ్ర కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు. పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడిన ముగ్గురు లష్కరే ఉగ్రవాదులతో అతడికి సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ సమయంలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఉగ్రవాదుల ఫొటోలో యాసిర్ కూడా ఉండడం గమనార్హం. దీంతో కొంత కాలంగా అతడి కదలికలపై భద్రతా బలగాలు నిఘా ఉంచాయి. మే 2024లో పూంఛ్‌లో భారత వైమానిక దళం కాన్వాయ్‌పై దాడి.. అదే ఏడాది అక్టోబరులో సోనామార్గ్ సమీపంలో కార్మికులపై దాడి, 2024 డిసెంబర్‌లో బోటా పత్రిలో సైన్యంపై దాడి వంటి ఘటనల్లో అతడి ప్రమేయం ఉంది. పూంఛ్ నుంచి యూస్‌మార్గ్ మీదుగా పుల్వామాలోని పఖేర్‌పోరా వైపు ఉగ్రవాదుల కదలికలు ఉన్నట్లు నిఘా వర్గాలు తెలపడంతో ఈ ఆపరేషన్ చేపట్టినట్లు సైనికాధికారులు వెల్లడించారు.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామం

**3రోజుల పాటు దాడులను నిలిపివేసిన పుతిన్**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శాంతి చర్చలకు అమెరికా ప్రతినిధులు మాస్కో చేరుకున్న వేళ రష్యా–ఉక్రెయిన్ తాత్కాలికంగా దాడులను నిలిపివేశాయి. జెలెన్‌స్కీ, పుతిన్ ప్రకటించిన 3 రోజుల విరామం శాశ్వత శాంతి ఒప్పందానికి బాటలు వేస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. రష్యా అధ్యక్ష భవనం ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ప్రకారం, శనివారం అర్ధరాత్రి నుంచి కీవ్‌పై మూడు రోజుల పాటు ఎలాంటి దాడులు జరపకూడదని పుతిన్ ఆదేశించారు. అమెరికా ప్రతినిధుల ఉక్రెయిన్ పర్యటన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విట్‌కాఫ్, కుష్నర్ శనివారం మాస్కో చేరుకున్నారు. రష్యా ప్రత్యేక ప్రతినిధి కిరిల్ దిమిత్రియేవ్ విమానాశ్రయంలో వారికి స్వాగతం పలికారు. 'వెల్‌కమ్ టు మాస్కో పీస్‌మేకర్స్' అంటూ వారి రాకకు సంబంధించిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. అమెరికా ప్రతినిధులు ఆదివారం కీవ్‌కు వెళ్లే అవకాశం ఉంది. గతంలో వీరు మాస్కోను సందర్శించినప్పటికీ, కీవ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. అమెరికా ప్రతినిధుల పర్యటన సమయంలో ఉక్రెయిన్ కూడా వైమానిక దాడులను నిలిపివేస్తుందని అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఇప్పటికే ప్రకటించారు. రష్యా కూడా ఇదే విధంగా వ్యవహరించాలని ఆయన కోరారు. అయితే అమెరికా ప్రతినిధుల రాకకు ముందు రష్యా కీవ్, బోరిస్పిల్ అంతర్జాతీయ విమానాశ్రయాలపై దాడులు చేసిందని జెలెన్‌స్కీ ఆరోపించారు.



అమెరికా ప్రతినిధులు విమానంలో ఉక్రెయిన్‌కు చేరుకునే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకునే ఈ దాడులు జరిగి ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. తమ డ్రోన్లు, క్షిపణుల కారణంగా రష్యా గగనతలం కూడా ప్రమాదకరంగా మారిందని పేర్కొన్న జెలెన్‌స్కీ, తదుపరి వారంలో రష్యా గగనతలానికి సంబంధించి తమ చర్యలను సర్దుబాటు చేసుకుంటామని తెలిపారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ఐదో ఏడాదిలోకి ప్రవేశించినప్పటికీ, కాల్పుల విరమణ, శాంతి ఒప్పందం విషయంలో ఇప్పటివరకు స్పష్టమైన పురోగతి కనిపించలేదు. దాదాపు 1,250 కిలోమీటర్ల ఫ్రంట్‌లైన్‌లోనూ ఇరు దేశాల దళాలు పెద్దగా ముందడుగు వేయలేకపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో అమెరికా ప్రతినిధుల మాస్కో, కీవ్ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. పుతిన్ ప్రకటించిన 72 గంటల దాడుల విరామం చర్చలకు అనుకూల వాతావరణం కల్పిస్తుందా? అమెరికా మధ్యవర్తిత్వంతో ఇరు దేశాలు మళ్లీ చర్చల బాట పడతాయా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. శాంతి చర్చలు నిలిచిపోవడంతో ఇటీవలి కాలంలో రష్యా ఉక్రెయిన్‌పై వైమానిక దాడులను మరింత తీవ్రతరం చేసింది. కీవ్‌తో పాటు పలు నగరాలపై రాత్రి మాత్రమే కాకుండా పగటి వేళల్లోనూ దాడులు జరుగుతున్నాయి. శుక్రవారం రష్యా డ్రోన్ కీవ్‌లోని ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ (ఎస్?బీయూ) ప్రధాన కార్యాలయాన్ని ఢీకొట్టింది. రష్యాలోని సైనిక లక్ష్యాలపై దీర్ఘశ్రేణి దాడులు నిర్వహిస్తున్న ఉక్రెయిన్ సంస్థల్లో ఎస్?బీయూ కూడా ఒకటి. మరోవైపు ఉక్రెయిన్ కూడా రష్యాలోని సైనిక స్థావరాలు, చమురు శుద్ధి కేంద్రాలు, ఇతర కీలక ఆర్థిక మౌలిక వసతులపై డ్రోన్, క్షిపణి దాడులు చేస్తోంది. రష్యా యుద్ధ సామర్థ్యాన్ని, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడంతో పాటు యుద్ధ ప్రభావాన్ని అక్కడి ప్రజలకు తెలియజేయాలన్నది ఉక్రెయిన్ వ్యూహంగా కనిపిస్తోంది. రష్యా రోస్టోవ్, వొరోనెజ్ ప్రాంతాల నుంచి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించడంతో పాటు రాత్రికి 167 దాడి డ్రోన్లను ఉపయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది. వీటిలో షహెద్ తరహా డ్రోన్లతో పాటు జెరాన్, డీకాయ్ డ్రోన్లు ఉన్నాయని పేర్కొంది. ఉక్రెయిన్ వైమానిక రక్షణ వ్యవస్థలు 128 డ్రోన్లను కూల్చివేయడం లేదా అడ్డుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు.



## జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు నగదు బహుమతులు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5 :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఆంగ్ల మాధ్యమంలో 489 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన భవానీకి మొదటి బహుమతి, 484 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన వల్లపు వినీలకు రెండో బహుమతి అందజేశారు. తెలుగు మాధ్యమంలో ప్రథమ బహుమతి ధారావత్ కవితకు, ద్వితీయ బహుమతి సయ్యద్ ఆబిద్ కు లభించింది. తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన, పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుతం ఖమ్మం రూరల్ మండలం ఎంపీపీఎస్ గుడిమళ్ల పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్టీఎఫ్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ధారావత్ రాములు తన తల్లిదండ్రులు ధారావత్ గోలియా, జానకి జ్ఞాపకార్థం రూ.10,116 నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ధారావత్ రాములు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 10న "చలో హైదరాబాద్" పోస్టర్ ఆవిష్కరించిన టీఈ - ఈజేఏసీ

**మేడ్చల్ :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తమ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీజీఈజేఏసీ చైర్మన్ రవి ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి వినోద్, అదనపు ప్రధాన కార్యదర్శి వై. రామేశ్వర్ గౌడ్, కో––చైర్మన్ బి. వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు చ. ఆనంద్ రెడ్డి, విఠల్, మదన్ రెడ్డి, రాజు, అలాగే పీఆర్‌టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి విఠల్, అదేవిధంగా, టీఎన్‌జీవోస్ కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు కార్తీక్, కార్యదర్శి భరత్ కుమార్, కోశాధికారి శేష సాయి గిరికాంత్, మహిళా సంయుక్త కార్యదర్శి కె. అశ్విని, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు కార్తిక్, కార్యదర్శి ఎల్. అక్షయ్ కుమార్తో పాటు నాగరాజ్, అబ్రహాం, ఉమాకాంత్, కిషోర్, శివ తదితరులు పాల్గొన్నారు.



## జీవో 22-ఏపై బీజేపీ మహాధర్నా

### కాలనీలను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్

**సికింద్రాబాద్ :** జీవో 22–ఏ కారణంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన 'చలో ఇందిరాపార్క్––మహాధర్నా'లో అల్వాల్ ప్రాంతానికి చెందిన కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేణుగోపాల్‌నగర్, మంగాపురం కాలనీ, ఆనందరావునగర్, జానకీనగర్, వాసవీనగర్, రామ్‌నగర్‌తో పాటు మచ్చబొల్లారం, అల్వాల్, వెంకటాపురం డివిజన్లలోని పలు కాలనీల సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో చేర్చడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. హెచ్ఎండబ్ల్యూఎస్ వాటర్ వర్క్స్‌కు సంబంధించిన రెండు గుంటలు, నాలుగు గుంటల భూమి సమస్యల కారణంగా మొత్తం కాలనీలు, ఇళ్లు, ప్లాట్లు ప్రభావితమయ్యేలా నిషేధిత జాబితాలో చేర్చడం సరికాదని వారు పేర్కొన్నారు. రైల్వే తదితర అంశాలను కూడా నిషేధిత జాబితాలో చేర్చడంతో రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీల ప్రతినిధులు ధర్నా చౌక్‌లో తమ సమస్యలపై లేఖలను సమర్పించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. అంతకుముందు అల్వాల్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల మాణిక్యరెడ్డి కూడా ఇదే అంశంపై ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మహాధర్నాకు ఆయా డివిజన్ల నుంచి ప్రత్యేక బస్సులతో పాటు కార్లలో కాలనీ ప్రజలు తరలివచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ వర్మ, డివిజన్ అధ్యక్షులు అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, వినయ్ శంకర్, సుజాత, ఉదయ్ ప్రకాష్, రాజిరెడ్డి, సూర్య, విజయ్ మండా, అనిల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలపై విద్యార్థులు, యువత నిరసన

### ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులకు ఒరిగిందేమీ లేదని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్వీ సికింద్రాబాద్ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో శనివారం తార్నాకలో నిర్వహించిన నిరసన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడు తూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలోనూ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ విధానాల తో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు పాల్గొని ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు సత్తిరెడ్డి, నవీన్‌నాయుడు, రహీమ్‌పాషా పాల్గొన్నారు.

# జ్ఞానజ్యోతిని వెలిగించేది ఉపాధ్యాయులే





**నాగారం,సెప్టెంబర్ 5(జనంవార్త) :** అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించేది ఉపాధ్యాయులేనని చింతకింది మల్లేశం,కాంగ్రెస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని సత్యనారాయణ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జిఎంస్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గౌస్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు చింతకింది మల్లేశం,కాంగ్రెస్ పార్టీ నాగారం డివిజన్ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పూర్వ (రిటైర్డ్) ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, కాలనీ అధ్యక్షులు రంగారెడ్డి,రెడ్యా నాయక్, కాలనీ జనరల్ సెక్రటరీ నాగరాజు,రిటైర్డ్ ఉపాధ్యాయులు,కాలనీ వాసులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అఖిల రాజ్ పౌండేషన్ 50 కిలోల బియ్యం అందజేత



**దుబ్బాక,సెప్టెంబర్ 05: (జనం వార్త) :** దుబ్బాక మండల పరిధిలోని గోసాన్ పల్లి గ్రామానికి చెందిన శనిగరం పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అఖిల రాజ్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కూకట్‌పల్లి ఎస్ఐ తౌడా సత్యనారాయణ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తామని తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే ఫౌండేషన్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో అఖిల రాజ్ ఫౌండేషన్ ప్రతినిధులు పాకనాటి రాజు,శనిగరం చిన్న బాలరాజు, యాదగిరి, బుమయ్య, నర్సయ్య,సునీల్,కిషన్, మినయ్య, సుధాకర్, భాస్కర్, రెడ్డబోయిన నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి మరో ముందడుగు



**కొల్లాపూర్, సెప్టెంబర్ 5 (జనం వార్త):** కొల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు మరింత వేగం పెరిగింది. పెద్దకొత్తపల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో హ్యామ్ రోడ్డు పనులకు, బాచారం గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు రాష్ట్ర మంత్రులు దనసరి సీతక్క, జూపల్లి కృష్ణారావుతో కలిసి నాగర్‌కర్నూల్ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం కన్వీనర్ డాక్టర్ మల్లు రవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక వసతులు ఎంతో కీలకమన్నారు. అభివృద్ధి పనులతో ప్రజలకు మెరుగైన



రవాణా సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన జీవన ప్రమాణాలు అందుతాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నక్కలపల్లి, బాచారం గ్రామాల్లో చేపడుతున్న పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను సూచించారు. కొల్లాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని డాక్టర్ మల్లు రవి హామీ ఇచ్చారు.

## గురువుల ఘనతను చాటిన గురుపూజోత్సవం

- విద్యార్థుల స్వపరిపాలన.. సృజనాత్మక ప్రదర్శనలు.. ప్రతిభకు ప్రోత్సాహం
- పిండిప్రోలులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5 :** ప్రభుత్వ జూనియర్ కళాశాల, పిండిప్రోలులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గురుపూజో త్సవం, విద్యార్థుల స్వపరిపాలన కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఉదయం నిర్వహించిన స్వపరిపా లన కార్యక్రమంలో విద్యార్థులు వివిధ పరిపాలనా బాధ్యతలను స్వీకరించి సమర్థవంతంగా నిర్వహిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. బాధ్యతాయుత నాయకత్వం, క్రమశిక్షణ, పరిపాలనా నైపుణ్యాలు ప్రదర్శించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. అనంతరం నిర్వహించిన గురుపూజోత్సవంలో విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగాలు, పెయింటింగ్స్, లఘు నాటికలతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయుల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన చిత్రాలను ప్రదర్శించి వాటి భావాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..



భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం వెనుక ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణరావు మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాల్లో గురువుల స్థానం విశిష్టమైనదన్నారు. జ్ఞానాన్ని అందించడంతో పాటు క్రమశిక్షణ, విలువలు, బాధ్యత, మానవత్వాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని తెలిపారు. కొంతమంది విద్యార్థులు తమ గురువులతో ఉన్న అనుభవాలను, తమ జీవితంపై ఉపాధ్యాయుల ప్రభావాన్ని భావోద్వేగంగా పంచుకోవడంతో ఆత్మీయ వాతావరణం నెలకొంది. అనంతరం కళాశాల సిబ్బంది విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం ముగింపులో ప్రభుత్వం అందించిన పాఠశాల బ్యాగులను ప్రిన్సిపాల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. "గురువు చూపిన దారిలో నడిస్తేనే విద్యార్థి భవిష్యత్తు బంగారు బాట అవుతుంది" అనే సందేశంతో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాయి.



## ఘనంగా శ్రీకృష్ణ పరమాత్మ పల్లకీ ఊరేగింపు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5 :** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం శ్రీకృష్ణ పరమాత్మ పల్లకీ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. పూలతో అలంక రించిన పల్లకీలో కొలువుదీరిన బాలకృష్ణుడి విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం పురవీధులు 'జై శ్రీకృష్ణ, హరే కృష్ణ' నామస్మరణతో మార్మోగాయి. భక్తులు భజనలు, కోలాటాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5 :** మండల పరిధిలో బీరోలు గ్రామంలో మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా ఎన్‌హెచ్‌సీ పీడబ్ల్యూడీ ఏపీఎం శారద, తిరుమలాయపాలెం మండల ఏపీఎం సత్యనారాయణరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎం సత్యనారాయణరాజు మాట్లాడుతూ.. మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతి పదవి చేపట్టిన తర్వాత ఆయన విద్యార్థులు, మిత్రులు పుట్టినరోజు వేడుకలు జరుపుతామని కోరగా.. తన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని ఆయన సూచించారని తెలిపారు. మంచి ఉపాధ్యాయుడు, మంచి విద్యార్థి ఉంటే దేశం బాగుపడుతుందని రాధాకృష్ణన్ చెప్పారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుడి జయంతి వేడుకను దివ్యాంగుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తన వంతు బాధ్యతగా అన్ని విధాలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా ఏపీఎం శారద మాట్లాడుతూ.. దివ్యాంగుల పునరావాస కేంద్రంలో ఫిజియోథెరపిస్ట్, ఐడీ స్పెషల్ ఎడ్యుకేటర్, స్పీచ్ థెరపిస్టులను నియమించి పిల్లలకు ఫిజియోథెరపీ, మాటలు నేర్పడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, తల్లిదండ్రులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ ఎస్కే జమీలా బేగం, ఫిజియోథెరపిస్ట్ స్వాతి, ఐడీ స్పెషల్ ఎడ్యుకేటర్ టి. లక్ష్మణరావు, స్పీచ్ థెరపిస్ట్ ఏ. నాగేశ్వరరావు, ఎంఎంఎస్ ఓబీ అధ్యక్షురాలు షేక్ నస్రీన్, శేఖర్, నాగమ్మ, నరసమ్మ, దివ్యాంగ చిన్నారులు, వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై కాంగ్రెస్ కుట్రను అడ్డుకుంటాం

### కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై బైఠాయించి బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

**దేవరుప్పుల :** పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయిం పులో రాజకీయ జోక్యాన్ని అడ్డుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకే కేటాయించాలని కోరారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అనర్హులకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఇప్పటికే సొంత ఇళ్లు, భూములు ఉన్నవారిని పక్కనపెట్టి, ఇల్లు లేని నిజమైన నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని అన్నారు. పేదలకు దక్కాల్సిన ఇళ్ల విషయంలో రాజకీయ జోక్యం చేసుకోవడం సరికాదన్నారు. గతంలో పేదల కోసం నిర్మించిన ఇళ్లను ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం అనర్హులకు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. పేదలను వారి ఇళ్ల నుంచి బయటకు పంపే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని, అవసరమైతే పేదల తరఫున పెద్దఎత్తున పోరాటం చేస్తామని అన్నారు.

# ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ

- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- ఎస్సీ, ఎస్టీల ఆర్థిక సాధికారతకు సమగ్ర కార్యాచరణ
- ఏజెన్సీ ప్రాంతాల్లో అవకాశాలు కాదు... అవగాహన లేకే వెనుకబాటుతనం
- ఎస్సీ, ఎస్టీ హైపవర్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, సెప్టెంబర్ 05 :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి విచారణ వేగంగా జరిపి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా కోర్టుల్లో పరిష్కరించేలా చూడాలని, ప్రత్యేక సెషన్ కోర్టులు, స్పెషల్ కోర్టుల్లో కేసులను రేషనలైజ్ చేసి పరిష్కరించాలని సీఎం సూచించారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, తప్పు చేసిన వారికి శిక్షపడేలా వ్యవస్థ పనిచేయాలని స్పష్టం చేశారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు, సంక్షేమంపై రాష్ట్రస్థాయి అత్యున్నత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వైద్యారోగ్యం తదితర అంశాలపై సీఎం కీలక సూచనలు చేశారు. గుంటూరు, అనంతపురం, తూర్పుగోదావరి, ప్రకాశం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలకు సంబంధించి ఎక్కువ కేసులు నమోదైన అంశంపై ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. కేసుల సంఖ్యతో పాటు వాటి స్వభావం, కారణాలు, పరిష్కారానికి పడుతున్న సమయం వంటి అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. కేసుల పరిష్కారం వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితులకు అందుతున్న పరిహారం సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిహారంతో పాటు హౌసింగ్ వంటి ఇతర ప్రయోజనాలను కూడా బాధితులకు త్వరితగతిన అందించాలని సూచించారు.

### ఎప్పటికప్పుడు జిల్లా, డివిజన్ స్థాయి సమావేశాలు

జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన సమావేశాలు ఇంకా 131 పెండింగ్‌లో ఉండటంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై జిల్లా కలెక్టర్లు తప్పనిసరిగా ఈ సమావేశాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక వెలువడి రెండున్నర దశాబ్దాలు పూర్తయిన నేపథ్యంలో అప్పటి పరిస్థితులు, ప్రస్తుతం వచ్చిన మార్పులను సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. గతంలో ఉన్నట్టుగా రెండు గ్లాసుల విధానం, దేవాలయాల్లోకి ప్రవేశం వంటి వివక్షలు ఇప్పుడు లేవని ..ఎస్సీ, ఎస్టీల్లో ఆర్థిక సాధికారత కల్పించడంతో పాటు ఆత్మవిశ్వాసం పెంచేలా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో ఇంక్లూజివ్ గ్రోత్ సాధించేలా కృషి చేయాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లోని విద్యార్థుల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులను ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదువుతున్న హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడం వల్ల మరింత ప్రయోజనం కలిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలోని విద్యాసంస్థల నుంచి కనీసం 5 నుంచి 10 శాతం మంది విద్యార్థులు ఉన్నత స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా నాణ్యమైన విద్య అందించడంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటువంటి మంచి అంశంపైనా కొన్ని పార్టీలు వివాదం సృష్టిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుని ప్రగతి సాధించకూడదన్న ఉద్దేశంతోనే వారు ఈ అంశాన్ని వివాదం చేస్తున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు.

### ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఉపాధి కార్యక్రమాలు

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని సంక్షేమ పథకాలలో లీకేజీలు లేకుండా చూస్తూ ఆయా నియోజకవర్గాన్ని ఓ మోడల్ గా అభివృద్ధి చేసేలా అంతా సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. పీ4, ఎంబీకే 10-20 వంటి కార్యక్రమాలను సమర్థంగా వినియోగించుకుంటే ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎస్సీ, ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కాఫీ వంటి వాణిజ్య పంటలు, అటవీ ఉత్పత్తుల ద్వారా గిరిజనుల ఆదాయాలను పెంచే అవకాశాలను వినియోగించుకోవాలని వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో అవకాశాలు లేక కాదు.. అవగాహన లేక మాత్రమే వెనుకబాటుతనం ఉంటోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, వాటిని ఆదాయ వనరులుగా మార్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల హాస్టళ్లలో నెట్‌జీరో విధానాన్ని అమలు చేయాలని... విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, మౌలిక వసతులపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ యువత నైపుణ్యంపై దృష్టి పెట్టి స్థానికంగా ఉద్యోగాలతోపాటు విదేశాల్లోనూ అవకాశాలు దక్కించుకునేలా ప్రయత్నిస్తామన్నారు. గత పాలనలో ఎస్సీఎస్టీ కార్పోరేషన్లను నిర్వీర్యం చేశారని కూటమి ప్రభుత్వం వచ్చాకే వాటిని పునరుద్ధరించామని వివరించారు.

### ఫిర్యాదులపై తక్షణ స్పందన

ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లలో టీచర్లు నివాసం ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కొండ్రు మురళి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సీఎం తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ గ్రామాలు, రహదారులపై హరిజన వాడ అనే పేర్లను మార్చాలంటూ పూతలపట్టు శాసనసభ్యుడు మురళీమోహన్ ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై తక్షణమే చర్యలు చేపడతామని సీఎం స్పష్టం చేశారు. గిరిజనులు ట్రైకార్ రుణాలను పెంచాలని వచ్చిన అభ్యర్థనపైనా సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి మంత్రులు డీబీవీ స్వామి, వి.అనిత, జి. సంధ్యారాణి, ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాద్ సహా రాష్ట్ర వ్యాప్త ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల శాసనసభ్యులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.




## పే-రివిజన్ కమిషన్ నియమిస్తాం

- 2 పెండింగ్ డీఏలను విడుదల చేస్తాం
- గత ప్రభుత్వం రద్దు చేసిన అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్ధరణ
- ఈహెచ్‌ఎస్ స్ట్రీమ్ లైన్.. 2022 ఏడాది సరెండర్ లీవుల విడుదల
- ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, సెప్టెంబర్ 5 :** ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 12వ పే-రివిజన్ కమిషన్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. అలాగే పెండింగులో ఉన్న 4 డీఏల్లో 2 డీఏల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. వీటితో పాటు మరికొన్ని ముఖ్యమైన పెండింగ్ అంశాలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్ర ఆదాయ-వ్యయాల లెక్కలను ఉద్యోగుల ముందు ఉంచారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా.... ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలతతో ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలను సీఎం ప్రకటించారు. 12వ పీఆర్సీ నియామకానికి అంగీకరించారు. అలాగే 1-7-2024, 1-1-2025లకు చెందిన రెండు డీఏల విడుదలకు ఆమోదం తెలిపారు. ఈ రెండు డీఏలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించనున్నారు. ఇక 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవులను వచ్చే సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాలో వేయడానికి అంగీకరించారు. ఇక పోలీసులకు 1 అడిషనల్ సరెండర్ లీవ్‌ను ఈ దసరాకు చెల్లించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇక గత ప్రభుత్వం రద్దు చేసిన పెన్షనర్ల అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నుంచి ఇచ్చేందుకు నిర్ణయించారు.

### రూ.30 వేల కోట్లకు పైగా పెండింగ్ బకాయిలు చెల్లించాం

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..." మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలి. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా... గత రెండేళ్ల కాలంలో ఒకటో తేదీన క్రమం తప్పకుండా జీతాలు ఇస్తున్నాం.. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇస్తున్నాం. 11 వేల మంది సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింపచేశాం. ఉద్యోగులకు సంబంధించి ఉన్న పెండింగ్ బిల్లుల్లో ఇప్పటి వరకు రూ.30,849 కోట్లు క్లియర్ చేశాం. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా వడ్డీలకు అప్పులు తెచ్చింది. ఆర్థిక సంస్థలతో చర్చించి రూ.1.50 లక్షల కోట్ల మేర అప్పులపై భారీగా ఉన్న వడ్డీలను రీ షెడ్యూల్ చేసి తగ్గించుకోగలిగాం. ప్రస్తుతం సరాసరి 9.1 శాతం వడ్డీని ప్రభుత్వం అప్పులపై చెల్లిస్తోంది. ఈ భారాన్ని ఇంకా తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. విధ్వంసమైన వ్యవస్థలను నెమ్మదిగా గాడిన పెడుతున్నాం. గత పాలకులు ఉద్యోగులను దగ్గరకే రానీయలేదు. రివర్స్ పీఆర్సీ ఇచ్చారు... అలాంటి పరిస్థితులు ఉద్యోగులు మరిచిపోవద్దు. ఉద్యోగులు వారి సమస్యల గురించి.. యూనియన్ల కోసం పని చేస్తారు. నేను రాష్ట్రం కోసం... ప్రజల కోసం ఆలోచించాలి. ఇందులో ఉద్యోగులూ భాగమే."అని ముఖ్యమంత్రి చెప్పారు.

### గత పాలకుల నిర్వాకం వల్ల పెళ్లిళ్లను వాయిదా వేసుకున్నాం:

ఉద్యోగులుఉద్యోగుల పెండింగ్ సమస్యలను.. డిమాండ్లను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటనపై సమావేశానికి హాజరైన ఉద్యోగ సంఘాల నేతల హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యల పట్ల సానుకూలత కనబరిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో పీఎఫ్ లోన్లను కూడా ఇవ్వకుండా వేధించడం వల్ల పెళ్లిళ్లను కూడా వాయిదా వేసుకున్న పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. రిటైర్మెంట్ ఉద్యోగులకు మేలు చేసేలా ఉన్న అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను గత ప్రభుత్వం రద్దు చేసింది. దాన్ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల్లోని ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సును పెంచినందుకూ కృతజ్ఞతలు తెలియచేశారు. రాష్ట్రానికున్న ఆర్థిక ఇబ్బందులను తాము అర్థం చేసుకున్నామని... రాష్ట్రాభివృద్ధికి, ప్రభుత్వానికి తమ వైపు నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తామని ఉద్యోగులు వెల్లడించారు.

## గిరిజనుల జన్యు రక్త వ్యాధులు ముందస్తుగానే గుర్తింపు

- రాష్ట్రంలోనే ఉన్న ఏకైక ప్రత్యేక ల్యాబ్‌లో 3 నెలల్లో 121 పరీక్షలు
- 94 మందిలో సమస్యల గుర్తింపు
- వైజాగ్‌లోని కెజీహెచ్ కేంద్రంగా పరీక్షలు, చికిత్స ఉచితం

**అమరావతి, సెప్టెంబర్ 5 :** గిరిజనుల ఆరోగ్యానికి మరింత భరోసా పెరిగింది. గిరిజన ప్రాంతాల్లో తలసేమియా, సికిల్‌సెల్ వంటి జన్యుపరమైన రక్త రుగ్మతలను ముందస్తుగా గుర్తించి, సకాలంలో వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రంలో తొలిసారిగా విశాఖలోని కేజీహెచ్‌లో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ కంపిటెన్స్ (సీఓసీ) ల్యాబ్ ద్వారా మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది మేలో ప్రారంభమైన ఈ కేంద్రం ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ప్రాంతీయ నిర్ధారణ కేంద్రంగా సేవలందిస్తోంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టితో గిరిజన ప్రాంతాల ప్రజలకు అధునాతన వైద్య సేవలను చేరువ చేస్తున్నారు. ఈ క్రమంలో కేజీహెచ్ లో ఉన్న కేంద్రంలో ఇటీవల వరకు 121 రక్త నమూనాలను పరీక్షించగా, 94 నమూనాల్లో జన్యుపరమైన హీమోగ్లోబిన్ వైవిధ్యాలు లేదా క్యారియర్ స్థితులు గుర్తించారు. పరీక్షలు, జన్యు సలహాలు, క్లినికల్ మేనేజ్‌మెంట్ సేవలను ఉచితంగా అందిస్తున్నారు.

### 94 మందిలో జన్యు వైవిధ్యాలు

పరీక్షల్లో 33 మందిలో సికిల్‌సెల్ ట్రైట్ (హెచ్‌బీఏఎస్) క్యారియర్ స్థితి, 23 మందిలో హోమోజైగస్ సికిల్‌సెల్ వ్యాధి (హెచ్‌బీఎస్‌ఎస్) గుర్తించారు. మరో 10 మందిలో తలసేమియా ట్రైట్, ఆరుగురిలో తలసేమియా మేజర్, మరో ఆరుగురిలో సికిల్‌సెల్?తలసేమియా కలయిక ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇద్దరిలో హెచ్‌బీడీ, హెచ్‌బీసీ, హెచ్‌బీఈ వంటి అరుదైన హీమోగ్లోబిన్ వైవిధ్యాలు బయటపడ్డాయి. మొత్తంగా పరీక్షించిన 121 నమూనాల్లో 94 అంటే 77.7 శాతం నమూనాల్లో జన్యుపరమైన హీమోగ్లోబిన్ వైవిధ్యాలు లేదా క్యారియర్ స్థితులు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.

### రూ.2.85 కోట్లతో మౌలిక వసతులు

కేంద్రం ఏర్పాటుకు రూ.2.85 కోట్ల విలువైన పరికరాల మౌలిక వసతులు సమకూరాయి. పరికరాల నిర్వహణ కోసం రూ.16.93 లక్షలు వార్షిక నిర్వహణ ఒప్పందాల (ఏఎంసీ) కింద కేటాయించారు. రియాజెంట్లు, పరీక్షా కిట్ల కోసం రూ.45.54 లక్షలు కేజీహెచ్ సీఎఫ్‌ఎంఎస్ ఖాతాకు జమ చేసి వినియోగానికి కేటాయించారు. ఈ సహకారంతో కేంద్రంలో నిర్వహించే నిర్ధారణ పరీక్షలు, జన్యు సలహాలు, క్లినికల్ మేనేజ్‌మెంట్ సేవలను రోగులకు 100 శాతం ఉచితంగా అందిస్తున్నామని కెజీహెచ్ సూపరింటెండెంట్ వాణి తెలిపారు.

## గురువులు దైవంతో సమానం

- సమాజ ప్రగతికి బాటలు వేస్తున్న ఉపాధ్యాయులు సేవలు చిరస్మరణీయం
- డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**ఏలూరు, సెప్టెంబరు 05 :** విద్యార్థులు భవిష్యత్తును బంగారుబాటలుగా తీర్చిదిద్దుతున్న గురువులు దైవంతో సమానం అన్నారు ఏలూరు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి. ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా 33 మంది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు, శాలువాలు, పండ్లను ఇచ్చి ఘనంగా సత్కరించారు. స్థానిక జిల్లా పరిషత్తు సమావేశం మందిరంలో భారతరత్న భారత మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)లు పూలదండలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆదర్శ గురువులు భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయులు అన్నారు. ఆదర్శ ఉపాధ్యాయులుగా, ఉపరాష్ట్రపతిగా అనంతరం రాష్ట్రపతిగా పనిచేసి విద్యావ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయులు పుట్టినరోజుని మనందరం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు జ్ఞానాన్ని అందించి సంఘంలో ఒక గౌరవనీయ వ్యక్తిగా తీర్చిదిద్దడంలో గురువులు పాత్ర అపారమైనదని అన్నారు. విద్యార్థులకు కేవలం చదువు, జ్ఞానం మాత్రమే కాకుండా సమాజంలో జీవించడానికి కావలసిన సోషల్ స్కిల్స్, ధైర్యము, సహనం, ఓర్పు ఇలాంటి ఎన్నో అమూల్యమైనవి విద్యార్థులకు అందిస్తున్నారని అన్నారు. జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యతో పాటు విలువలు నేర్పించడం చాలా అవసరమని అన్నారు. క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అందిస్తూ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు సేవలు అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులు సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా మరింత నిబద్ధతతో పనిచేసే స్ఫూర్తి కలుగుతుందన్నారు. విద్యార్థి దశలో మంచి కన్నా చెడును త్వరగా గ్రహిస్తారని ఈ విషయాన్ని గమనించి మంచి మార్గం వైపు మళ్ళించాలన్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు విషయ పరిజ్ఞానాన్ని నేర్పించి వారు ఆకలింపు చేసుకునేలా గురువులు తీర్చిదిద్దాలన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య( చంటి) మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు తర్వాత సరైన మార్గంలో నడిపించేది గురువు ఒక్కరేనని అన్నారు. ఆ గురువుకి మనమందరం కూడా శిరస్సు వంచి నమస్కరించాలని అన్నారు. గురువు అంటే దైవంతో సమానం అని, విద్యార్థికి సరైన నడకని బాటని వేసి మంచి సంస్కృతి సంప్రదాయాలను అలవర్చి ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దే గురువు పాత్ర చాలా అమోఘమైనదని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, పరీక్షలు నిర్వహణ సహాయ కమిషనరు ఆర్.ఆశ, ఉప విద్యాశాఖ అధికారులు డా.పి.యస్.సుధాకర్, యన్.రవీంద్ర భారతి, జిల్లా పరిషత్తు, విద్యాశాఖ అధికారులు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## భద్రతా చర్యలు పాటించని యజమానులపై క్రిమినల్ కేసులు

### ఏలూరు జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ కృష్ణమూర్తి

**ఏలూరు, సెప్టెంబర్, 5 :** కర్మాగారాలలో పటిష్టమైన భద్రతా చర్యలు పాటించని యజమాను లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఏలూరు జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ కృష్ణమూర్తి హెచ్చరించారు. ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాలో ప్రమాదకరమైన రసాయనాలు కర్మాగారాలలో ఉత్తమ భద్రత విధానాలపై ఆయా సంస్తలలో పనిచేసే భద్రతా అధికారులతో శనివారం రాజమండ్రిలోని ఆంధ్రపేపెర్ కర్మాగారంలో కృష్ణమూర్తి సమీక్షించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాలోని కర్మాగారాలలో ముఖ్యంగా ప్రమాదకరమైన రసాయనాలు తయారుచేసే కర్మాగారాలలో కార్మికుల భద్రతకు పూర్తిస్థాయిలో భద్రత చర్యలు చేయవలసిందే బాధ్యత ఆయా కర్మాగార యజమానులదేనన్నారు. ఆయా కర్మాగారాలలో భద్రతా చర్యలను భద్రతా అధికారులు ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలన్నారు. తమ శాఖ సిబ్బంది తనిఖీకి వచ్చినప్పుడు భద్రతా లోపాలను గుర్తించినట్లయితే కర్మాగారాలను మూసివేసేందుకు చర్యలు తీసుకుంటామని, అంతేకాక సంబంధిత కర్మాగార యజమానులు, భద్రతా అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాస, ఏలూరు తూర్పు గోదావరి జిల్లాల నుండి వివిధ కర్మాగారాముల నుండి మొత్తం 50 మంది భద్రతా అధికారులు హాజరయ్యారు.

## మెగా డిఎస్సీ-2025 నియామక ప్రక్రియలో సంపూర్ణ పారదర్శకత

- క్రీడా కోటా కింద ఈడిగ ప్రభాకర్ ఎస్‌జీటీ (తెలుగు) ఎంపికపై విచారణ
- నివేదిక అందగానే నిబంధనలకు అనుగుణంగా చర్యలు

**అమరావతి, సెప్టెంబర్ 5 :** కర్నూలు జిల్లా, కౌతాళం మండలం, వల్లూరు ఎంపీపీఎస్ (న్యూ) పాఠశాలలో క్రీడా కోటా కింద ఈడిగ ప్రభాకర్, ఎస్‌జీటీ (తెలుగు)గా ఎంపిక, పోస్టింగ్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ గత కొద్ది రోజులుగా వస్తున్న మీడియా కథనాలపై పాఠశాల విద్యాశాఖ ప్రకటన విడుదల చేసింది. ఘటన గురించి తెలిసిన వెంటనే శాఖాపరమైన దర్యాప్తును విద్యా శాఖ ప్రారంభించింది. ఉన్నతాధికారులు విచారణ ప్రక్రియను పరిశీలిస్తున్నారు. కర్నూలు డీఈఓ విచారణను ప్రారంభించి, సమగ్ర పరిశీలన కోసం సంబంధిత రికార్డులను, వెరిఫికేషన్ ఫైళ్లను తెప్పించారు. విచారణ నివేదిక అందగానే, రిక్రూట్మెంట్, సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మెగా డిఎస్సీ-2025 నియామక ప్రక్రియలో సంపూర్ణ పారదర్శకత, ప్రతిభ ఆధారిత ఎంపిక, విధానాన్ని అవలంభించామని పాఠశాల విద్యాశాఖ పునరుద్ఘాటిస్తోంది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ప్రకటన విడుదల చేశారు.



## విపత్తు సమయంలో సిబ్బంది సేవలు ఎనలేనివి

### వాటర్ బ్రౌజర్ అగ్నిమాపక వాహనాన్ని ప్రారంభించిన ఏలూరు ఎమ్మెల్యే

**ఏలూరు, సెప్టెంబర్, 5 :** విపత్తు సమయంలో రాష్ట్ర విపత్తు నివారణ మరియు అగ్నిమాపక దళం సిబ్బంది అందించే సేవలు ఎనలేనివని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) చెప్పారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో 80 లక్షల రూపాయల 15వ ప్రణాళిక సంఘం నిధులతో ప్రభుత్వం అందించిన అధిక నీటి సామర్థ్యం కలిగిన వాటర్ బ్రౌజర్ అగ్నిమాపక వాహనాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తుఫానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో రాష్ట్ర విపత్తు నివారణ, అగ్నిమాపక దళం సిబ్బంది అందించే సేవలతో ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా రక్షించుకోగలుతున్నామన్నారు. నూతన వాహనం ద్వారా మరింత మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో 7 అగ్నిమాపక కేంద్రాలు ఉన్నామని, 2026 ఏప్రిల్ నుండి ఇప్పటివరకు 135 అగ్ని ప్రమాదాలను నివారించి 2.39 కోట్ల రూపాయల ఆస్తిని అగ్నిప్రమాదాల బారి నుండి రక్షించామన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది రాఘవులు, ప్రభృతులు పాల్గొన్నారు.



# 200 కోట్ల క్లబ్‌లో 'ఇరుముడి'




మాస్ మహరాజ్ రవితేజ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. ఈ చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఫలితంగా ఈ చిత్రం రూ.200 కోట్ల వసూళ్లను రాబట్టినట్టు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. అయితే, ఈ చిత్రం ఇంతటి భారీ విజయానికి గల కారణాలను పరిశీలిస్తే, ఎక్కువగా మాస్ యాంగిల్‌లో కనిపించే రవితేజ ఇందులో భిన్నమైన పాత్రలో కనిపించారు. సాధారణ మధ్యతరగతి తండ్రి (త్రినాథ్)గా కనిపించారు. కూతురి ప్రేమకోసం పరితపించే తండ్రిగా భావోద్వేగభరితమైన నటనతో ఆకట్టుకున్నారు. ఆయన అభినయం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగు ప్రజలకు, ముఖ్యంగా అయ్యప్ప స్వామి భక్తులకు బాగా తెలిసిన ఇరుముడి దీక్ష గురించి ఈ సినిమాలో చూపించారు. ఈ అంశం ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. తన ప్రాణమైన కూతురు మణెమ్మ (బేబీ నక్షత్ర) కోసం రవితేజ 41 రోజుల అయ్యప్ప దీక్షను స్వీకరిస్తారు. ఆ దీక్ష ఆయన జీవితాన్ని ఎలా మార్చిందనేది కథలో కీలకమైన అంశం. ఈ రెండు అంశాలకు తోడు సెంటిమెంట్‌తో పాటు ఊహించని మలుపులు, క్లైమాక్స్ ట్విస్ట్ ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేశాయి. ఇది కూడా సినిమా విజయానికి ఓ కారణంగా చెప్పొచ్చు. అలాగే, ఓ తండ్రిగా తన కూతురిపై ప్రేమ చూపించడమే కాదు, సమాజంలో అమ్మాయిలకు జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా హీరో పోరాటం చేయడం కూడా ప్రేక్షకులను కదిలించింది. ఇతపోతే, చివరగా తెలుగు ప్రజలకు బాగా సుపరిచితమైన 'మల్లెపూల పల్లకి' పాటను ఈ సినిమాలో చూపించడం ప్లస్ పాయింట్. అభిమానులు ఆ పాటకు థియేటర్లలో భజనలు చేశారు. 'యాలాలో.. యాలాలో', 'కార్తీకమాసం' పాటలూ ఆకట్టుకున్నాయి. ఇలా అన్ని అంశాలు కలిసిరావడంతో ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ మూవీగా నిలిచింది.

# నువ్వెవరికి తెలుసు అన్నారు

### నటి వైష్ణవి చైతన్య

ఒకప్పుడు తనకు ఎదురైన ప్రశ్న తననెంతో బాధపెట్టిందని అన్నారు నటి వైష్ణవి చైతన్య. ఆనంద్ దేవరకొండతో కలిసి 'ఎపిక్: ఫస్ట్ సెమిస్టర్'తో సందడి చేసేందుకు ఆమె సిద్ధమయ్యారు. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నటి మాట్లాడుతూ.. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. "నిన్ను ఎవరైనా గుర్తుపడతారా?, నువ్వు ఎవరికైనా తెలుసా?, గూగుల్‌లో నీ పేరు కొడితే నీ గురించి ఏమైనా వస్తుందా?'.. ఇలా ఒకప్పుడు నన్ను చాలా ప్రశ్నలు అడిగారు. ఆరోజు నేను ఉన్న స్థాయి ఏంటో నాకు తెలుసు. అయినా ఎందుకో బాధేసింది. చాలా రోజులు అది నన్ను వెంటాడింది. ఇప్పుడు ఆ ప్రశ్నలన్నిటికీ సమాధానం దొరుకుతుంది. గూగుల్‌కు వెళ్లి నా గురించి వెతికితే.. నా వివరాలు వస్తాయి. నేను చేసిన సినిమాలు వస్తాయి. నా కెరీర్ మొత్తం కనిపిస్తుంది. ఇది నాకు ఎపిక్ మూమెంట్" అని వైష్ణవి చెప్పారు. ఇక, ఈవెంట్‌కు అతిథిగా వచ్చిన రష్మికపై ఆమె ప్రశంసలు కురిపించారు. రష్మిక కెరీర్ ఎంతోమంది అమ్మాయిలకు స్ఫూర్తి అని తెలిపారు. ఆదిత్య హాసన్ తెరకెక్కించిన 'ఎపిక్'ను సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. శివాజీ, వాసుకి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 11న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'డెలులు' సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి



ప్రస్తుతం యువతలో బాగా ట్రెండ్ అవుతున్న 'డెలులు' అనే పదమే టైటిల్‌గా తెరకెక్కుతున్న చిత్రం 'డెలులు'. క్రియేటివ్ లాంచ్‌ప్యాడ్ బ్యానర్‌పై సంకీర్త్ కొండ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రీతం కస్తూరి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ రాజ్‌కుమార్ కథ, అదనపు సంభాషణలు అందించగా.. రెష్మిత్ ఎస్. కౌశిక స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాశారు. టైటిల్ నుంచే విభిన్నంగా అనిపిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. యువతరం నటీనటులతో తెరకెక్కుతున్న 'డెలులు' మూవీ టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఒక నిమిషం 32 సెకండ్ల నిడివి ఉన్న ఈ టీజర్.. 'బ్రేకప్ దేవా' అనే డైలాగ్‌తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత వచ్చే సన్నివేశాలు, పాత్రల మధ్య జరిగే సరదా సంభాషణలు టీజర్‌కు మంచి ఫన్ టచ్‌ను తీసుకొచ్చాయి. టీజర్‌లోని పలు డైలాగ్స్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. 'ఆడదానివైన నువ్వు.. చీప్‌గా ఓ మగాడి కోసం మారతావా అంటావా.. సెల్ఫ్ రెస్పెక్ట్ లేదా నీకు', 'నువేమైనా ఫాదర్ ఆఫ్ ఇండియానా?', 'నువ్వు అత్తాపూర్‌కు రారా.. నీళ్ల ట్యాంకర్ దగ్గర ఆడోళ్లతో కొట్టిస్తా', 'కుక్కకు పుట్టినవా నువ్వు' వంటి డైలాగ్స్ టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. ఈ డైలాగ్స్, కామెడీ సన్నివేశాలు సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ముఖ్యంగా ఓ ఇంటి నేపథ్యంలో చోటుచేసుకునే సరదా సంఘటనలు, పాత్రల మధ్య కెమిస్ట్రీ టీజర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. కామెడీతో పాటు కుటుంబ ప్రేక్షకులను అలరించే అంశాలకు కూడా సినిమాలో ప్రాధాన్యత ఇచ్చినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. మొత్తంగా టీజర్ ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్‌కు మంచి స్పందన రాగా.. తాజాగా వచ్చిన టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. సాంకేతికంగా కూడా 'డెలులు'కు మంచి బృందం పనిచేస్తోంది. జై రాజ్ నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. హరికృష్ణ కురపాటి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆది చెబ్రోలు సంగీతం అందిస్తున్నారు. టీజర్‌లో సంగీతం కూడా సన్నివేశాలకు తగ్గట్టుగా ఆకట్టుకుంటోంది.



# తమన్నాకి ఆ హీరో ప్రపోజ్ చేసాడా?



మిల్కీబ్యూటీ తమన్నా భాటియా ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ప్రధానంగా తన ఫోకస్‌ను హిందీ చిత్ర పరిశ్రమపైనే పెట్టారు. ఐటెం సాంగ్స్‌తో పాటు హీరోయిన్‌గానూ ఆమెకు అవకాశాలు క్యూకడుతున్నాయి. విజయ్ వర్మతో బ్రేకప్ తర్వాత కెరీర్, వ్యాపారాలపై సరికొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇదిలాఉండగా ఓ స్టార్ హీరో వేదిక మీదే తమన్నాకు ప్రపోజ్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. లస్ట్ స్టోరీస్ 2 సమయంలో తన సహనటుడు విజయ్ వర్మతో తమన్నాకి ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఇద్దరూ కొన్నాళ్లు సీక్రెట్‌గా డేటింగ్ చేశారు. సినిమా ఫంక్షన్లు, ఈవెంట్స్, విహారయాత్రలతో తమన్నా - విజయ్ హల్‌చల్ చేశారు. కానీ ఎక్కడా కూడా తమ బంధాన్ని బయటపెట్టలేదు. ఆ తర్వాత నెమ్మదిగా ఇద్దరూ ఓపెన్ అయ్యారు. రేపో మాపో పెళ్లి అనుకుంటుండగా తమన్నా - విజయ్ వర్మలు అనూహ్యంగా విడిపోయారు. వీరి మధ్య బ్రేకప్‌కు దారి తీసిన కారణాలు ఏంటన్నది మాత్రం తెలియరాలేదు. కెరీర్‌లో నిలదొక్కుకోవాలని విజయ్ వర్మ.. పెళ్లి చేసుకుని జీవితంలో స్థిరపడాలని తమన్నా నిర్ణయించుకోవడమే ఇందుకు ప్రధాన కారణంగా బాలీవుడ్ మీడియా కోడై కూసింది. బ్రేకప్ తర్వాత తమన్నా- విజయ్‌లు వారి జీవితాల్లో బిజీ అయ్యారు. సినిమాలు, షూటింగ్స్, బిజినెస్ ఇతర వ్యవహారాల్లో తలమునకలయ్యారు. ఈ బాధ నుంచి బయటకు రావడానికి సినిమాలను పెంచారు తమన్నా. అలాగే ఇప్పటి వరకు గ్లామరస్ రోల్స్ చేసిన నో కిస్ రూల్‌ను పక్కాగా ఫాలో అయిన ఈ ముద్దుగుమ్మ.. ఈ నిబంధనను కూడా పక్కనపెట్టారు. ఇంటిమేట్ సీన్స్, బెడ్ సీన్స్‌లో నటించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నట్లుగా సంకేతాలు ఇచ్చారు. దీనికి తగినట్లుగానే రాగిణి ఎంఎంస్ 3 వంటి బోల్డ్ సినిమాలో నటించేందుకు అగ్రిమెంట్ మీద సంతకం చేసింది. ప్రస్తుతం తమిళంలో పురుషన్, హిందీలో వీవాన్ ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్, వీ శాంతారామ్ బయోపిక్, రోహిత్ శెట్టి, జగన్ శక్తిలు తెరకెక్కించనున్న సినిమాలలో తమన్నా నటిస్తున్నారు. ఇవి కాకుండా మరిన్ని ప్రాజెక్ట్‌లు చర్చల దశలో ఉన్నాయి. అన్నింటిలోకి సిద్ధార్థ్ మల్హోత్రా సరసన నటిస్తోన్న వీవాన్ ఫోర్స్ ది ఫారెస్ట్ ముందు రిలీజయ్యే అవకాశం ఉంది. తాజాగా కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఈ సినిమాలోని సమఝోనా అనే పాటను విడుదల చేశారు. ఈ సాంగ్ లాంచ్ కార్యక్రమం శుక్రవారం ముంబైలో జరిగింది. ఈ సందర్భంగా సిద్ధార్థ్-తమన్నాల కెమెస్ట్రీ అదిరిపోయింది. సమజోనా పాటను పాడుతూ.. మోకాళ్లపై కూర్చొని తమన్నాకు ప్రపోజ్ చేస్తున్నట్లుగా సిద్ధార్థ్ ఉండగా.. మిల్కీబ్యూటీ చిరునవ్వులు చిందిస్తూ సిగ్గుపడింది. అలాగే షూటింగ్ సమయంలో జరిగిన కొన్ని సంఘటనలను సిద్ధార్థ్ పంచుకున్నారు.




# 'ఎపిక్ -ఫస్ట్ సెమిస్టర్' ట్రైలర్ రిలీజ్

'బేబీ' మూవీ సక్సెస్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా రాబోతున్న కొత్త సినిమా 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్'. ఈ యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ కి ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ఎస్. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 11న ఈ మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా చిత్ర ట్రైలర్ రిలీజ్ చేసి సినిమాపై అంచనాలు పెంచారు.

# సూర్య సరసన వామికా గబ్బి

'డిసి' సినిమాతో మెరిసిన వామికా గబ్బి మరో మంచి అవకాశాన్ని సొంతం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈసారి ఆమె అగ్ర కథానాయకుడు సూర్య సరసన కథానాయికగా నటించేందుకు ఎంపికైనట్టు సమాచారం. సూర్య తదుపరి చిత్రం హెచ్.వినోద్ దర్శకత్వంలో తెరకెక్కనుంది. ఇటీవల విజయ్‌తో 'జన నాయకుడు' చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడే హెచ్.వినోద్. ఆయన సూర్య 49వ చిత్రం కోసం కథని సిద్ధం చేశారు. అందులోనే వామికా కథానాయికగా నటించనుంది. ఈ చిత్రం తర్వాత సూర్య కెరీర్‌కి ఓ కీలక మైలురాయిలాంటి 50వ చిత్రాన్ని లోకేశ్ కనగరాజ్ తెరకెక్కిస్తారని సమాచారం. సూర్యని ఇదివరకు 'విక్రమ్' సినిమాలో రోలెక్స్‌గా చూపించారు లోకేశ్. ఈసారి సూర్యతో ఆయన తెరకెక్కించనున్న సినిమా రోలెక్స్ ప్రపంచం చుట్టూనే సాగనున్నట్టు తెలుస్తోంది.



# 200 కోట్ల క్లబ్‌లో ‘ఇరుముడి’



మాస్ మహరాజ్ రవితేజ హీరోగా నటించిన తాజా చిత్రం ‘ఇరుముడి’. శివ నిర్వాణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. ఈ చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఫలితంగా ఈ చిత్రం రూ.200 కోట్ల వసూళ్లను రాబట్టినట్టు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. అయితే, ఈ చిత్రం ఇంతటి భారీ విజయానికి గల కారణాలను పరిశీలిస్తే, ఎక్కువగా మాస్ యాంగిల్‌లో కనిపించే రవితేజ ఇందులో భిన్నమైన పాత్రలో కనిపించారు. సాధారణ మధ్యతరగతి తండ్రి (త్రినాథ్)గా కనిపించారు. కూతురి ప్రేమకోసం పరితపించే తండ్రిగా భావోద్వేగభరితమైన నటనతో ఆకట్టుకున్నారు. ఆయన అభినయం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగు ప్రజలకు, ముఖ్యంగా అయ్యప్ప స్వామి భక్తులకు బాగా తెలిసిన ఇరుముడి దీక్ష గురించి ఈ సినిమాలో చూపించారు. ఈ అంశం ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. తన ప్రాణమైన కూతురు మణెమ్మ (బేబీ నక్షత్ర) కోసం రవితేజ 41 రోజుల అయ్యప్ప దీక్షను స్వీకరిస్తారు. ఆ దీక్ష ఆయన జీవితాన్ని ఎలా మార్చిందనేది కథలో కీలకమైన అంశం. ఈ రెండు అంశాలకు తోడు సెంటిమెంట్‌తో పాటు ఊహించని మలుపులు, క్లైమాక్స్ ట్విస్ట్ ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేశాయి. ఇది కూడా సినిమా విజయానికి ఓ కారణంగా చెప్పొచ్చు. అలాగే, ఓ తండ్రిగా తన కూతురిపై ప్రేమ చూపించడమే కాదు, సమాజంలో అమ్మాయిలకు జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా హీరో పోరాటం చేయడం కూడా ప్రేక్షకులను కదిలించింది. ఇతపోతే, చివరగా తెలుగు ప్రజలకు బాగా సుపరిచితమైన ‘మల్లెపూల పల్లకి’ పాటను ఈ సినిమాలో చూపించడం ప్లస్ పాయింట్. అభిమానులు ఆ పాటకు థియేటర్లలో భజనలు చేశారు. ‘యాలాలో.. యాలాలో’, ‘కార్తీకమాసం’ పాటలూ ఆకట్టుకున్నాయి. ఇలా అన్ని అంశాలు కలిసిరావడంతో ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ మూవీగా నిలిచింది.

# నువ్వెవరికి తెలుసు అన్నారు

## నటి వైష్ణవి చైతన్య

ఒకప్పుడు తనకు ఎదురైన ప్రశ్న తననెంతో బాధపెట్టిందని అన్నారు నటి వైష్ణవి చైతన్య. ఆనంద్ దేవరకొండతో కలిసి ‘ఎపిక్: ఫస్ట్ సెమిస్టర్’తో సందడి చేసేందుకు ఆమె సిద్ధమయ్యారు. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నటి మాట్లాడుతూ.. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. “నిన్ను ఎవరైనా గుర్తుపడతారా?, నువ్వు ఎవరికైనా తెలుసా?, గూగుల్‌లో నీ పేరు కొడితే నీ గురించి ఏమైనా వస్తుందా?’.. ఇలా ఒకప్పుడు నన్ను చాలా ప్రశ్నలు అడిగారు. ఆరోజు నేను ఉన్న స్థాయి ఏంటో నాకు తెలుసు. అయినా ఎందుకో బాధేసింది. చాలా రోజులు అది నన్ను వెంటాడింది. ఇప్పుడు ఆ ప్రశ్నలన్నిటికీ సమాధానం దొరుకుతుంది. గూగుల్‌కు వెళ్లి నా గురించి వెతికితే.. నా వివరాలు వస్తాయి. నేను చేసిన సినిమాలు వస్తాయి. నా కెరీర్ మొత్తం కనిపిస్తుంది. ఇది నాకు ఎపిక్ మూమెంట్” అని వైష్ణవి చెప్పారు. ఇక, ఈవెంట్‌కు అతిథిగా వచ్చిన రష్మికపై ఆమె ప్రశంసలు కురిపించారు. రష్మిక కెరీర్ ఎంతోమంది అమ్మాయిలకు స్ఫూర్తి అని తెలిపారు. ఆదిత్య హాసన్ తెరకెక్కించిన ‘ఎపిక్’ను సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. శివాజీ, వాసుకి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 11న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ‘డెలులు’ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి



ప్రస్తుతం యువతలో బాగా ట్రెండ్ అవుతున్న ‘డెలులు’ అనే పదమే టైటిల్‌గా తెరకెక్కుతున్న చిత్రం ‘డెలులు’. క్రియేటివ్ లాంచ్‌ప్యాడ్ బ్యానర్‌పై సంకీర్త్ కొండ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రీతం కస్తూరి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ రాజ్‌కుమార్ కథ, అదనపు సంభాషణలు అందించగా.. రెష్మిత్ ఎస్. కౌశిక స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాశారు. టైటిల్ నుంచే విభిన్నంగా అనిపిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. యువతరం నటీనటులతో తెరకెక్కుతున్న ‘డెలులు’ మూవీ టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఒక నిమిషం 32 సెకండ్ల నిడివి ఉన్న ఈ టీజర్.. ‘బ్రేకప్ దేవా’ అనే డైలాగ్‌తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత వచ్చే సన్నివేశాలు, పాత్రల మధ్య జరిగే సరదా సంభాషణలు టీజర్‌కు మంచి ఫన్ టచ్‌ను తీసుకొచ్చాయి. టీజర్‌లోని పలు డైలాగ్స్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. ‘ఆడదానివైన నువ్వు.. చీప్‌గా ఓ మగాడి కోసం మారతావా అంటావా.. సెల్ఫ్ రెస్పెక్ట్ లేదా నీకు’, ‘నువేమైనా ఫాదర్ ఆఫ్ ఇండియానా?’, ‘నువ్వు అత్తాపూర్‌కు రారా.. నీళ్ల ట్యాంకర్ దగ్గర ఆడోళ్లతో కొట్టిస్తా’, ‘కుక్కకు పుట్టినవా నువ్వు’ వంటి డైలాగ్స్ టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. ఈ డైలాగ్స్, కామెడీ సన్నివేశాలు సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ముఖ్యంగా ఓ ఇంటి నేపథ్యంలో చోటుచేసుకునే సరదా సంఘటనలు, పాత్రల మధ్య కెమిస్ట్రీ టీజర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. కామెడీతో పాటు కుటుంబ ప్రేక్షకులను అలరించే అంశాలకు కూడా సినిమాలో ప్రాధాన్యత ఇచ్చినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. మొత్తంగా టీజర్ ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్‌కు మంచి స్పందన రాగా.. తాజాగా వచ్చిన టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. సాంకేతికంగా కూడా ‘డెలులు’కు మంచి బృందం పనిచేస్తోంది. జై రాజ్ నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. హరికృష్ణ కురపాటి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆది చెబ్రోలు సంగీతం అందిస్తున్నారు. టీజర్‌లో సంగీతం కూడా సన్నివేశాలకు తగ్గట్టుగా ఆకట్టుకుంటోంది.



# తమన్నాకి ఆ హీరో ప్రపోజ్ చేసాడా?



మిల్కీబ్యూటీ తమన్నా భాటియా ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ప్రధానంగా తన ఫోకస్‌ను హిందీ చిత్ర పరిశ్రమపైనే పెట్టారు. ఐటెం సాంగ్స్‌తో పాటు హీరోయిన్‌గానూ ఆమెకు అవకాశాలు క్యూకడుతున్నాయి. విజయ్ వర్మతో బ్రేకప్ తర్వాత కెరీర్, వ్యాపారాలపై సరికొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇదిలాఉండగా ఓ స్టార్ హీరో వేదిక మీదే తమన్నాకు ప్రపోజ్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. లస్ట్ స్టోరీస్ 2 సమయంలో తన సహనటుడు విజయ్ వర్మతో తమన్నాకి ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఇద్దరూ కొన్నాళ్లు సీక్రెట్‌గా డేటింగ్ చేశారు. సినిమా ఫంక్షన్లు, ఈవెంట్స్, విహారయాత్రలతో తమన్నా – విజయ్ హల్‌చల్ చేశారు. కానీ ఎక్కడా కూడా తమ బంధాన్ని బయటపెట్టలేదు. ఆ తర్వాత నెమ్మదిగా ఇద్దరూ ఓపెన్ అయ్యారు. రేపో మాపో పెళ్లి అనుకుంటుండగా తమన్నా – విజయ్ వర్మలు అనూహ్యంగా విడిపోయారు. వీరి మధ్య బ్రేకప్‌కు దారి తీసిన కారణాలు ఏంటన్నది మాత్రం తెలియరాలేదు. కెరీర్‌లో నిలదొక్కుకోవాలని విజయ్ వర్మ.. పెళ్లి చేసుకుని జీవితంలో స్థిరపడాలని తమన్నా నిర్ణయించుకోవడమే ఇందుకు ప్రధాన కారణంగా బాలీవుడ్ మీడియా కోడై కూసింది. బ్రేకప్ తర్వాత తమన్నా- విజయ్‌లు వారి జీవితాల్లో బిజీ అయ్యారు. సినిమాలు, షూటింగ్స్, బిజినెస్ ఇతర వ్యవహారాల్లో తలమునకలయ్యారు. ఈ బాధ నుంచి బయటకు రావడానికి సినిమాలను పెంచారు తమన్నా. అలాగే ఇప్పటి వరకు గ్లామరస్ రోల్స్ చేసిన నో కిస్ రూల్‌ను పక్కాగా ఫాలో అయిన ఈ ముద్దుగుమ్మ.. ఈ నిబంధనను కూడా పక్కనపెట్టారు. ఇంటిమేట్ సీన్స్, బెడ్ సీన్స్‌లో నటించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నట్లుగా సంకేతాలు ఇచ్చారు. దీనికి తగినట్లుగానే రాగిణి ఎంఎంఎస్ 3 వంటి బోల్డ్ సినిమాలో నటించేందుకు అగ్రిమెంట్ మీద సంతకం చేసింది. ప్రస్తుతం తమిళంలో పురుషన్, హిందీలో వీవాన్ ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్, వీ శాంతారామ్ బయోపిక్, రోహిత్ శెట్టి, జగన్ శక్తిలు తెరకెక్కించనున్న సినిమాలలో తమన్నా నటిస్తున్నారు. ఇవి కాకుండా మరిన్ని ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. అన్నింటిలోకి సిద్ధార్థ్ మల్హోత్రా సరసన నటిస్తోన్న వీవాన్ ఫోర్స్ ది ఫారెస్ట్ ముందు రిలీజయ్యే అవకాశం ఉంది. తాజాగా కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఈ సినిమాలోని సమఝోనా అనే పాటను విడుదల చేశారు. ఈ సాంగ్ లాంచ్ కార్యక్రమం శుక్రవారం ముంబైలో జరిగింది. ఈ సందర్భంగా సిద్ధార్థ్–తమన్నాల కెమెస్ట్రీ అదిరిపోయింది. సమఝోనా పాటను పాడుతూ.. మోకాళ్లపై కూర్చొని తమన్నాకు ప్రపోజ్ చేస్తున్నట్లుగా సిద్ధార్థ్ ఉండగా.. మిల్కీబ్యూటీ చిరునవ్వులు చిందిస్తూ సిగ్గుపడింది. అలాగే షూటింగ్ సమయంలో జరిగిన కొన్ని సంఘటనలను సిద్ధార్థ్ పంచుకున్నారు.




# ‘ఎపిక్ -ఫస్ట్ సెమిస్టర్’ ట్రైలర్ రిలీజ్

‘బేబీ’ మూవీ సక్సెస్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా రాబోతున్న కొత్త సినిమా ‘ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్’. ఈ యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ కి ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ఎస్. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 11న ఈ మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా చిత్ర ట్రైలర్ రిలీజ్ చేసి సినిమాపై అంచనాలు పెంచారు.

# సూర్య సరసన వామికా గబ్బి

‘డిసి’ సినిమాతో మెరిసిన వామికా గబ్బి మరో మంచి అవకాశాన్ని సొంతం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈసారి ఆమె అగ్ర కథానాయకుడు సూర్య సరసన కథానాయికగా నటించేందుకు ఎంపికైనట్టు సమాచారం. సూర్య తదుపరి చిత్రం హెచ్.వినోద్ దర్శకత్వంలో తెరకెక్కనుంది. ఇటీవల విజయ్‌తో ‘జన నాయకుడు’ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడే హెచ్.వినోద్. ఆయన సూర్య 49వ చిత్రం కోసం కథని సిద్ధం చేశారు. అందులోనే వామికా కథానాయికగా నటించనుంది. ఈ చిత్రం తర్వాత సూర్య కెరీర్‌కి ఓ కీలక మైలురాయిలాంటి 50వ చిత్రాన్ని లోకేశ్ కనగరాజ్ తెరకెక్కిస్తారని సమాచారం. సూర్యని ఇదివరకు ‘విక్రమ్’ సినిమాలో రోలెక్స్‌గా చూపించారు లోకేశ్. ఈసారి సూర్యతో ఆయన తెరకెక్కించనున్న సినిమా రోలెక్స్ ప్రపంచం చుట్టూనే సాగనున్నట్టు తెలుస్తోంది.

PUBLISHED AND OWNED BY **DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS** 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500083.,**EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132**, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com